





# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL /2012/44706

ఆదివారం 4 జనవరి 2026 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంచిక : 313 | పేజీలు : 8


## రాష్ట్ర భవిష్యత్తు తాకట్టు

### తప్పుడు లెక్కలు ఇచ్చింది కేసీఆర్ బంధువే

- చచ్చినా.. బతికినా.. తెలంగాణ కోసమే
- రాష్ట్రానికి నష్టం కలిగించే చిన్న తప్పు కూడా చేయను
- పాలమూరు-రంగారెడ్డికి మొదటి విడత 45 టీఎంసీలు..
- మలివిడత 45 టీఎంసీలకు అనుమతి ఇవ్వాల్సిందే
- లేదంటే జూరాల నుంచి 70 టీఎంసీలు తరలిస్తాం
- జగన్, చంద్రబాబు, మోదీ.. ఎవరు అడ్డుపడతారో చూస్తా: సీఎం రేవంత్‌రెడ్డి
- పాలమూరు-రంగారెడ్డికి 90 టీఎంసీలకు అనుమతివ్వాలని సభ ఏకగ్రీవ తీర్మానం


హైదరాబాద్:

కేసీఆర్‌కు పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు తాగు, సాగునీరివ్వాలని లేదు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పేరిట రూ.55 వేల కోట్లలో.. కాంట్రాక్టర్లకు రూ.20 వేల కోట్ల బిల్లులు ఇచ్చి రాష్ట్రాన్ని కొల్లగొట్టారు. ఉమ్మడి రాష్ట్రంలో మంజూరైన ప్రాజెక్టులకు ఎవరూ అభ్యంతరం చెప్పకూడదనే వాటిని పునర్విభజన చట్టంలో చేర్చారు. ప్రాజెక్టు ప్రతిపాదిత ప్రాంతాన్ని జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడంతో కొత్త ప్రాజెక్టు అని చంద్రబాబు అడ్డం పడ్డారు. "చచ్చినా తెలంగాణ కోసం చస్తాం. ఈ మట్టిలోనే కలుస్తాం. ఈ ప్రజల కోసమే పోరాడతాం. ఇదీ.. ఇక్కడున్న వారి అందరి చిత్తశుద్ధి. మా అందరికీ భిన్నాభిప్రాయాలు ఉండొచ్చు. తెలంగాణ నీళ్లు, నిధులు, అభివృద్ధి విషయంలో మాకందరికీ ఏకాభిప్రాయం ఉంది. నూటికి నూరు శాతం ఈ తెలంగాణ కోసం నిక్కచ్చిగా.. నిటారుగా నిలబడతాం తప్ప.. ఎవరికీ తలవంచం"అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర నీటి హక్కులను కాపాడతామన్నారు. "పాలమూరు-రంగారెడ్డికి 45 టీఎంసీలు మొదటి విడత.. 45 టీఎంసీలు మలివిడత అనుమతులు రావాల్సిందే. అనుమతి ఇవ్వకపోతే జూరాల నుంచి 70 టీఎంసీలను మేము తరలిస్తాం. జూరాలకు వచ్చిన జలాలను వచ్చినట్టు ఇటే తరలిస్తా. ఆపడానికి జగన్ వస్తారా? చంద్రబాబు వస్తారా? నరేంద్రమోదీ



## బుద్ధుడు అందరివాడు

- ప్రదర్శనను తిలకిస్తున్న ప్రధాని మోదీ
- గౌతమ బుద్ధుడు ప్రజలందరి సమైక్యతా సాధకుడు 3
- భారత దేశానికి సంబంధించినంత వరకూ బుద్ధ భగవానుడి అవశేషాలు కేవలం కళాఖండాలు మాత్రమే కావు
- అవి మన ఘనమైన వారసత్వ సంపద, నాగరికతలో భాగం"



## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురు కాల్పులు

- రెండు ఘటనల్లో 14 మంది మావోయిస్టుల మృతి
- కిష్టారం అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పులు
- పామేడు ఏసీఎం మడకం హుంగా, ఏరియా కమిటీ సభ్యురాలు మడకం ముచ్చుకి మృతి

3



## ఉపాధి పథకం.. చట్టబద్ధ హామీ

- జీ రామ్ జీతో గ్రామీణ కార్మికుల హక్కులను కాలరాసే కుట్ర
- కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే మండిపాటు
- కొత్త చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్
- మహిళల ఆర్థిక గౌరవాన్ని ఈ పథకం బలోపేతం చేసింది
- కొత్త చట్టం చట్టం ద్వారా పని హక్కును రద్దు చేసే ప్రయత్నం జరుగుతోంది

## అవసరంలో ఉన్నవారికి న్యాయం అందాలి



- న్యాయవాదులు కక్షిదారుల పట్ల దయతో మెలగాలి
- న్యాయ వ్యవస్థలో సహానుభూతి అత్యంత కీలకం
- సమాజం మెరుగుపడాలంటే అవసరంలో ఉన్నవారికి కచ్చితంగా న్యాయం అందాలి
- యువ న్యాయవాదులు కెరీర్‌ను నిర్మించుకొనే క్రమంలో సున్నితత్వాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ కోల్పోవద్దు 3
- చాణక్య వర్సిటీ స్నాతకోత్సవంలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ వెల్లడి

## భారాస... జలద్రోహి

శాసనసభలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్

- బేసిన్‌లోని 66%జలాలను ఏపీకి ఇవ్వాలని 2015 నుంచి 2020 వరకు గత పాలకులు అంగీకరిస్తూ వచ్చారు
- ట్రిబ్యునల్ నిర్ణయం తీసుకునే వరకు తెలంగాణకు 34% జలాలు సరిపోతాయని 2020లో అంగీకరించారు
- వచ్చే ఏడాదిలోగా ట్రిబ్యునల్ తుది తీర్పు రాబోతోంది
- కాళేశ్వరానికి రూ.89,794 కోట్లు ఖర్చు చేసిన భారాస.. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ.27,513 కోట్లే వెచ్చించి అన్యాయం చేసింది

హైదరాబాద్

కృష్ణా బేసిన్‌లో నీటి వినియోగం విషయంలో తెలంగాణకు గత పాలకులే మరణశాసనం రాశారని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. బేసిన్‌లోని 66%జలాలను ఏపీకి ఇవ్వాలని 2015 నుంచి 2020 వరకు గత పాలకులు అంగీకరిస్తూ వచ్చారన్నారు. ట్రిబ్యునల్ నిర్ణయం తీసుకునే వరకు తెలంగాణకు 34% జలాలు




సరిపోతాయని 2020లో అంగీకరించారని వెల్లడించారు. కృష్ణా బేసిన్ అంశాలపై శనివారం శాసనసభలో ఆయన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. "కృష్ణా, గోదావరి బేసిన్లలో మొత్తం లభ్యత ఉన్న 1,050 టీఎంసీల్లో 763 టీఎంసీలు తెలంగాణకే ఇవ్వాలని ఇప్పుడు బ్రిజేశ్ ట్రిబ్యునల్ ముందు శాస్త్రీయంగా వాదనలు వినిపిస్తున్నాం. వచ్చే ఏడాదిలోగా ట్రిబ్యునల్ తుది తీర్పు - మిగతా2లో

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి
- ఇప్పటికే ఒక విడత మంజూరు చేశాం
- మరో మూడు విడతలు కొనసాగిస్తాం
- గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు చెల్లించిన బిల్లుల్లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి
- 'తొలి విడతగా మంజూరు చేసిన 4.50 లక్షల ఇళ్లలో సుమారు 3 లక్షలు వివిధ దశల్లో ఉన్నాయి.

హైదరాబాద్

రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియగా జరుగుతుందని, ఇప్పటికే ఒక విడత మంజూరు చేశామని, మరో మూడు విడతలు కొనసాగిస్తామని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఏటా ఏప్రిల్‌లో ప్రకటిస్తామన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు చెల్లించిన బిల్లుల్లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయని, దానిపై విచారణ పూర్తయిన తర్వాత పెండింగ్ బిల్లులను చెల్లిస్తామని పేర్కొన్నారు. "తొలి విడతగా మంజూరు చేసిన 4.50 లక్షల ఇళ్లలో సుమారు 3 లక్షలు వివిధ దశల్లో ఉన్నాయి. సుమారు 52 వేల గృహప్రవేశాలవుతున్నాయి. వచ్చే వర్షాకాలంలోగా తొలి విడత మంజూరైన ఇళ్ల నిర్మాణం పూర్తవుతుంది. పట్టణ ప్రాంతాల్లో త్వరలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది. జీహెచ్‌ఎంసీ పరిధిలో స్థలాలు గుర్తించి మంజూరు చేస్తాం. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చి వదిలేసిన వాసాలమర్రిలోనూ మేమే నిర్మిస్తున్నాం. 2014లో రూ.3 లక్షలతో ఇళ్లను అప్పటి ప్రభుత్వం మంజూరు చేసినా నిధులు విడుదల చేయలేదు. సుమారు 12 వేల ఇళ్లను పునాదుల స్థాయిలోనే వదిలివేసింది. లబ్ధిదారులకు అప్పటివరకు జరిగిన చెల్లింపులు మినహాయించి మిగిలిన మొత్తాన్ని ఇస్తాం. శాసనసభ -



# సావిత్రిబాయి పూలే 195 వ జయంతిని చేర్యాలలో జాతీయ జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలోమహానాడు ఘనంగా నిర్వహించడం జరిగింది.

బుట్టి సత్యనారాయణ
జాతీయ మాల మహానాడు
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**అక్షర రేఖ జనవరి 3(చేర్యాల మండల ప్రతినిధి)** చేర్యాల : చేర్యాలలో అంగడి బజార్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంగడి బజార్ లో భారతదేశం మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని ఆ మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ మాట్లాడుతూ! సావిత్రిబాయి పూలే 1831 వ సంవత్సరం జనవరి 3 న మహారాష్ట్రలోని సతార జిల్లా, ఖండాల తాలూకాలోని నయాగవ్ అనే చిన్న గ్రామంలో జన్మించారు. సావిత్రిబాయికి 9 ఏళ్లు ఉన్నప్పుడు 13 ఏళ్ల వయసున్న జ్యోతిరావు పూలతో వివాహం జరిగింది. జ్యోతిరావు పూలే తన భార్యకు విద్య నేర్పితే సమాజం మార్పు సాధ్యమని చదువు నేర్పారు దేశంలోనే మొట్టమొదటి టీచరుగా ఆమె అర్హత పొందారు ఆమె అర్హత. సత్యశోధకు సమాజ్ స్థాపించారు. బడుగు బలహీన వర్గాల స్త్రీలకే కాకుండా బ్రాహ్మణ స్త్రీల కూడా చదువు చెప్పారు బ్రాహ్మణ స్త్రీ యొక్క కుమారుని దత్త తీసుకొని సాదుకున్నారు. సావిత్రిబాయి పాఠశాలకు వెళ్లే దారిలో ఆమె పడ్డ కష్టాలు వర్ణనాతీతశీ ఆమె పాఠశాలకు వెళ్లేటప్పుడు తన సంచిలో ఒక పాత చెరువు పెట్టుకొని వెళ్లేవారు దారిలో జనాలు వేసిన పేడతో కట్టుకున్న చీరే పాడైపోతే స్కూలుకి వెళ్లి వేరే చీర కట్టుకొని పాఠాలు చెప్పేవారు మళ్లీ ఇంటికి వచ్చేటప్పుడు పాడైన చీర కట్టుకునేవారు. ఆమె జీవితమే మనందరికీ ఆదర్శం. ఈ కార్యక్రమంలో :- రిటైర్డ్ ఉద్యోగస్తులు గుస్కరామదాస్, పుట్ట యాదయ్య, శ్రీరాశీ మల్లయ్య, శ్రీరాశీ ఆగయ్య, జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీరాం వెంకటేష్ ,



చేర్యాల పట్టణ అధ్యక్షులు పుట్టరాజు , మహిళా అధ్యక్షురాలు గుస్క వాసంతి, పట్టణ యూత్ అధ్యక్షు బుట్టి సాయికుమార్ , మండల నాయకులు మద్దూరి కనకయ్య, బుట్టి శ్రీనివాస్ , వ లిమే సావిత్రి కాటం బాలయ్య, బుట్టి భాగయ్య , తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రి బాయ్ పూలే



**జోగులాంబ గద్వాల, జనవరి 03(అక్షర రేఖ ) :** సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రాజు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆశన్న, సమసమాజ సేవా ట్రస్ట్ డైరెక్టర్ వెంకటరామయ్య శెట్టి అన్నారు.శనివారం అలంపూర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆధునిక సామాజిక విప్లవమూర్తి సావిత్రిబాయి పూలే 195వ జయంతి కేవిపిఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1831 జనవరి 3న మహారాష్ట్రలోని నయాగౌ గ్రామంలో సావిత్రిబాయి పూలే జన్మించారని అన్నారు. ఆమె భారత దేశంలో అట్టడుగు కులాల మహిళల విద్యాభివృద్ధికి భర్త సహకారంతో కృషి చేశారని తెలిపారు.1848లో మొట్టమొదటి బాలికల పాఠశాల స్థాపించారని, భారత దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులుగా సావిత్రిబాయి పూలే నిలిచారని తెలిపారు. సావిత్రిబాయి పూలే వితంతువు పునర్వివాహాలను ప్రోత్సహించారని, బాల్యవివాహాలను వ్యతిరేకించారని, సత్యశోధకు సమాజ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు.కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపల్లె దేవదాసు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎమెలమ్మ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ఆలీ అక్బర్, టీచర్లు మాధవి, లక్ష్మి ,లక్ష్మీకాంతమ్మ, కేవీపీఎస్ నాయకులు నరసింహ,అయ్యప్ప,జయన్న, మాలిక్ బాషా, పుల్లన్న తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా నోముల ఎల్లా గౌడ్ 6వ వర్ధంతి.



**డిసెంబర్ 3 మందమర్రి, (అక్షర రేఖ ప్రతినిధి).** మందమర్రి పట్టణంలోని స్థానిక సింగరేణి మనోవికాస్ పాఠశాలలో నోముల ఎల్ల గౌడ్ వర్ధంతి వేడుకలను శనివారం విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు ముఖ్య అతిథిగా హాజరై పూలమాల వేసి నివాళు లు అర్పించిన అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పండ్లు పంపిణీ చేయటం జరిగింది.మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్ లు మాట్లాడుతూ నోముల ఎల్లా గౌడ్ మందమరి పట్టణానికే కాదు రాష్ట్రవ్యాప్తంగా ఎల్లా గౌడ్ అంటే తెలియని వారు ఎవరూ లేరు అని మందమరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, ఓబీసీ సెల్ చైర్మన్ గా రాష్ట్ర గీతా పారిశ్రామిక డైరెక్టర్ గా లాంటి ఉన్నత పదవులు పొందడం జరిగిందని ఆయన చేపట్టిన ప్రతి పదవికి న్యాయం చేయడం జరిగిందని మందమర్రి పట్టణంలో కార్యకర్తలకు గాని ప్రజలకు గాని ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన కూడా నేను ఉన్న అంటూ ప్రతి ఒక్కరికి వారి సమస్యలు తీర్చడంలో ఎల్ల గౌడ్ ముందుండేవారని, ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా ఎల్లా గౌడ్ గారు అంటే తెలియని వారు లేరని వారు గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్,పుల్లూరి లక్ష్మణ్,బానోతు నీలయ్య,బానోతునిలయ సట్ల రవి,గుడ్ల రమేష్ నెరువట్ల శ్రీనివాస్,పైడిమల్ల నర్సింగ్,గోగుల రాజయ్య,మంకు రమేష్ మంద తిరుమల్,ఏటూరి ఆంజనేయులు, బండి శంకర్, రాకం సంతోష్,యూత్ నాయకులు, సట్ల సంతోష్, మాయ తిరుపతి,ముడారపు శేఖర్, మహంత్ అర్జున్, రాయబారపు కిరణ్, సొతుకు ఉదయ్, వద్లూరి సునీల్ కుమార్ జావీద్, వీరన్న, తుంగపిండి విజయ్, అందుగుల లక్ష్మణ్, కదలి శ్రీనివాస్, విజయ్, కందుల ఓదెలు, నెల్లి రాజలింగు, ఆకుల అంజి, పెంచాల రాజన్న, డాక్టర్ లింగన్న , క్రాంతి సంతోష్, జగదీష్, అరుణ్ బలగం, భద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీఎస్ శభాష్ గూడెం లో చదువుల తల్లి,భారత దేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతి“ ఉత్సవాలు

**అక్షర రేఖ జనవరి 03(చేర్యాల మండల ప్రతినిధి)** చేర్యాల :చేర్యాల మండలం శబాష్ గూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ మరాఠీ మాట్లాడుతూ వేలాది సంవత్సరాలుగా భారత సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రజలకు విద్య నిరాకరించబడిన రోజుల్లో,అలాగే ఉన్నత వర్గాలతో సహా మహిళా లోకం అంతటికీ విద్య నిరాకరించబడిన కాలంలో మహిళా విద్య ఆవశ్యకతను గుర్తించిన మహనీయులు “మహాత్మా జ్యోతిరావు పూలే ఆనాడు ఉన్న కట్టుబాట్లను తెంపుకుని స్వతహాగా నిరక్ష్యరాస్యురాలు అయిన తన శ్రీమతి సావిత్రి బాయి పూలే గారికి ఇంట్లోనే చదువు చెప్పి... తనతో పూణే పట్టణంలోని మొదటి పాఠశాలను 1848 లోనే స్థాపించారు. మహిళకు విద్య నేర్పడం ఏంటని ఆ కుటుంబంపై తీవ్రమైన ఒత్తిడి తెచ్చారు, దాడులు చేశారు, ఎన్నో అవమానాలకు గురి చేశారు. సావిత్రి బాయి పూలే పాఠశాలకు వెళ్లే సమయంలో పేడతో కొట్టినా కూడా తమ ప్రయత్నాన్ని ఆపలేరు. ఆనాడు ఆ మహనీయ



దంపతులు సమాజంలో మార్పు కోసం తమ జీవితాలను ఫణంగా పెట్టి పోరాడిన ఫలితంగానే నేడు భారత సమాజంలోని మహిళా లోకం అన్ని రంగాల్లోనూ విద్య ఉద్యోలలో ఈరోజు ఈ స్థితిలో ఉన్నారనీ గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పత్తిపాక మోహన్ బాబు, సోమరపు రేణుక,బండికింది స్వప్న మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మట్టి పాటల మాణిక్యాలకు ఘన సన్మానం

జానపదానికి పట్టాభిషేకం గ్రామీణ కోకిలకు గౌరవం
నక్క లక్ష్మీలు గంగవలను సత్కరించిన సర్పంచ్ మహేష్
మన గ్రామ గర్వం. మన జానపద కళాకారులు

**జగిత్యాల: జనవరి 3 అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** మన మట్టి వాసనను, జానపద సంస్కృతిని తమ పాటల ద్వారా ప్రపంచానికి పరిచయం చేస్తూ, గ్రామానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామానికి చెందిన నక్క లక్ష్మిలు నక్క గంగవ్వలను గ్రామ సర్పంచ్ ఫోన్ శెట్టి మహేష్ ఘనంగా సన్మానించారు. వారి ప్రతిభను గుర్తించిన సర్పంచ్, గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ వార్డు సభ్యులు కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఫోన్ శెట్టి మహేష్ మాట్లాడుతూ అంతరించిపోతున్న జానపద కళలను కాపాడుతూ, మన సంస్కృతిని భావి తరాలకు అందిస్తున్న ఇలాంటి కళాకారులను గౌరవించుకోవడం మన అందరి బాధ్యతని కొనియాడారు.



గ్రామీణ కళాకారుల అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రంజిత్ కుమార్, వార్డు సభ్యులు అరికెళ్ల నవీన, ప్రశాంత్, శెట్టి లక్ష్మి రవీందర్, మారిశెట్టి సంధ్య రాజు, ముత్తునూరి రాయమల్లు, సట్టా నరసయ్య, కందుల లాస్య శేఖర్ గౌడ్, బండారి సంజీవ్, గర్వందుల కళ్యాణి జలంధర్ గౌడ్,రాజుల గంగారాం,గ్రామ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ మార్కెట్ పనులు త్వరగా పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

**జనగామ జిల్లా /అక్షర రేఖ) జనవరి3:** జిల్లా ప్రతినిధి రాస మల్ల మల్లేష్ / జనగాం మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణం పూర్తయ్యే దశలో ఉన్న మోడల్ వెజ్ & నాన్‌వెజ్ మార్కెట్ తుది పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్ భవన నిర్మాణ నాణ్యత, అంతర్గత వసతులు, షాపుల ఏర్పాటు, పారిశుధ్య సదుపాయాలు, తాగునీటి వసతి, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సదుపాయాలు, వ్యర్థాల నిర్వహణ. ప్రజలకు సౌకర్యవంతంగా వినియోగించేలా చేపట్టిన ఏర్పాట్లను సమగ్రంగా సమీక్షించారు. మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి, మార్కెట్‌ను ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. మోడల్ వెజ్ & నాన్‌వెజ్ మార్కెట్ పట్టణ ప్రజలకు అవసరమైన కీలక



సౌకర్యమని... శుభ్రత, పారిశుధ్యం మరియు నాణ్యతపై ఎలాంటి రాజీ లేకుండా తుది పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జనగాం మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ శాఖ డి ఈ & ఏ ఈ, కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

# వేసవిలో భారీ ఎత్తున విడుదల చేసేందుకు ‘మండాడి’ చిత్రయూనిట్ సన్నాహాలు..

హైలెట్‌గా నిలవనున్న సెయిల్ బోట్ రేసింగ్ సీక్వెన్సెస్

=రా ఇన్ఫోటైన్‌మెంట్ నుండి 16వ ప్రాజెక్ట్‌గా ‘మండాడి‘ చిత్రం రాబోతోంది. మదిమారన్ పుగళేంది దర్శకత్వంలో సూరి, సుహాస్ ప్రధాన పాత్రల్లో ఇంటెన్స్ స్పోర్ట్స్-యాక్షన్ డ్రామాగా రూపుదిద్దుకుంటోంది. ఇంటెన్స్ రా అండ్ రస్టిక్, రూటెడ్ కథతో భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. అద్భుతమైన విజువల్స్, అద్భుతమైన నటన, ఎమోషన్స్‌తో ఈ మూవీ రాబోతోంది. ముఖ్యంగా సుహాస్ మొదటిసారి పూర్తి స్థాయి విలన్‌గా నటించడంతో ఈ మూవీ మరింత ప్రత్యేకంగా చేసిందని సమాచారం.ద2026 వేసవిలో ఈ మూవీని విడుదల చేయాలని ‘మండాడి’ టీం ప్రయత్నిస్తోంది. ఈ మేరకు షెడ్యూల్ చేసినట్టుగా సమాచారం. ఇది సూరి కెరీర్‌లో అతిపెద్ద, అత్యంత ప్రతిష్టాత్మక చిత్రంగా నిలుస్తుంది. ఇంత మూవీ, అందులోని కారెక్టర్ మరింత స్పెషల్‌గా ఉండబోతోంది. సూరి, సుహాస్ యాక్షన్ సీక్వెన్స్, హై-ఇంటెన్సిటీతో సముద్రంలో ఉండే యాక్షన్ సన్నివేశాలు, సెయిల్ బోట్ రేస్ ఎపిసోడ్ల కోసం వారిద్దరూ పడిన కష్టం, ఆరు నెలల పాటు పొందిన కఠిన శిక్ష ఇవన్నీ సినిమాల్లో ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. తమిళం, తెలుగు, హిందీ భాషలలో విడుదలవుతున్న ఈ చిత్రం పాన్-ఇండియన్ రీచ్‌ను



లక్ష్యంగా పెట్టుకుంది. భారతీయ సినిమాలో ఇంతకు ముందెన్నడూ చూడనిదాన్ని అడ్రినలిన్ రష్ కలిగించేలా సెయిల్ బోట్ రేసింగ్ సీన్లను షూట్ చేసినట్టుగా సమాచారం. వరల్డ్ క్లాస్ క్వాలిటీని ఇచ్చేందుకు అంతర్జాతీయ యాక్షన్ నిపుణులను టీంలోకి తీసుకున్నారు. టాప్ యాక్షన్ కొరియోగ్రాఫర్ పీటర్ హెయిన్ దాదాపు 60 రోజులు ఈ చిత్రం కోసం పనిచేశారు. తీవ్రమైన, వాస్తవిక, భావోద్వేగాలతో నడిచే స్టంట్ డిజైన్‌ను అందించారు. 75 కోట్ల అంచనా బడ్జెట్‌తో నిర్మించబడిన ‘మండాడి’ అంతర్జాతీయ ప్రమాణాలతో మెప్పించబోతోంది. మిగిలిన షూటింగ్ పూర్తయిన తర్వాత విడుదల తేదీని చిత్రయూనిట్ ప్రకటించనుంది.

## జిల్లా ప్రతినిధి రాస మల్ల మల్లేష్



**జనగామ జిల్లా/ అక్షర రేఖ) జనవరి3** 2025-26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి సీఎంఆర్ (కస్టమర్ మిల్డ్ రైస్) సేకరణ ప్రక్రియను ఏఎంసి గోదాం -ఘన్‌పూర్ స్టేషన్‌లో శనివారం అడిషనల్ కలెక్టర్ బెన్ షాలోమ్ ప్రారంభించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... కొనుగోలు కేంద్రాల నుండి సేకరించిన ధాన్యాన్ని వెంటనే మిల్లింగ్ చేసి, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా నాణ్యమైన బియ్యాన్ని (సీఎంఆర్) సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌కు అప్పగించాలని మిల్లర్ల ను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ ఘన్‌పూర్ స్టేషన్, తహశీల్దార్, ఘన్‌పూర్ స్టేషన్, డీటీసీ లు, ఎస్ డబ్ల్యు సి మేనేజర్,ఎ ఎమ్ సి చైర్మన్లు, రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

## చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195 వ జయంతి ఘనంగా జరపడం జరిగింది బహుజన సమాజ్ పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు పట్నం రమేష్

**అక్షర్ రేఖ ప్రతినిధి యాచారం జనవరి 3 2026** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని తుర్కయంజాల్ చౌరస్తాలో సోషల్ మీడియా కన్వీనర్ ఏర్పుల రవికుమార్ అధ్యక్షతన సావిత్రిబాయి పూలే గారి 195వ జయంతి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు పట్నం రమేష్ కురుమ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అసమానతలతో కూడిన నిచ్చెన మెట్ల వ్యవస్థలో పురుషాధికత్యగల సమాజంలో కేవలం ఒకే వర్గం వారు చదువుకోవాలని అందులో కూడా మహిళలు చదువుకోకూడదు అని మూర్ఖప్ సమాజానికి మార్పు తీసుకురావడానికి కంకణం కట్టుకొని




సమాజ చైతన్యానికి చదువు ఒక్కటే మార్గమని మహాత్మ జ్యోతిరావు పూలే తన ఇల్లాలు వైన సావిత్రిబాయి పూలే గారికి స్వయంగా చదువు నేర్పించి శ్రీ సమాజం అంతటికీ చదువు నేర్పించడానికి పునాదులు వేసినటువంటి సంఘసంస్కర్త లు భారత దేశ మొదటి పంతులమ్మ సావిత్రిబాయి పూలే గారు. వారి కుటుంబాన్ని త్యాజించి పిల్లలను కనకుండా ఈ సమాజాన్ని తమ పిల్లలుగా భావించి ఎన్నో అవమానాలు ఎదురైనా భరించి ముందుకు సాగిన గొప్ప మహిళా మూర్తి సమాజ మార్పుకు విప్లవ ఉద్యమాలకు కారకులు కూడా ఆ పుణ్యా దంపతులే భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ గారి కూడా ఈ పుణ్య దంపతులే ఆదర్శమని చెప్పక తప్పదు కాబట్టి వారి ఆశయాలను బహుజన సమాజ్ పార్టీ నిత్యం చైతన్య పరుస్తూ ఉంటుందని అన్నారు దఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లంపంగి రాజు మాజీ అధ్యక్షులు వద్దిగళ్ల బాబు ప్రధాన కార్యదర్శి మల్లెల రఘు మాజీ ఉపాధ్యక్షులు మేతరి కుమార్ మాజీ కార్యదర్శి భూతం రమణ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఫీల్డ్ అసిస్టెంట్ లకు పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి అంజయ్య



**అక్షర రేఖ ప్రతినిధి యాచారం జనవరి 3 2025** దఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య డిమాండ్ చేశారు. ఈ నెలకు ఆయన మండల కేంద్రంలో సూపర్డెంట్ శైలజకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతహారునెల్లగా ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు ఇవ్వకపోవడంతో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు జిల్లాలో యాచారం కందుకూరు మండలంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు ఎందుకు ఇవ్వట్లేదని ప్రశ్నించారు. వెంటనే చెల్లించని యెడల అందరిని కూడగట్టి పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సి వస్తుందని చెప్పారు మీ దగ్గర గ్రామాల నుండి ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొనడం జరిగింది

## నవ్య బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

--ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు



**జగిత్యాల టౌన్, జనవరి 03, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల పట్టణంలోని నవ్య బాలికల జూనియర్ కళాశాల లో ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా విద్యార్థినులకు ముగ్గులు పోటీలు ఎంతో ఉత్సాహంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.సందర్భంగా కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని సంబరాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సంక్రాంతి పండుగ ప్రాధాన్యతను విద్యార్థినులకు తెలియజేయాలనే ఉద్దేశంతో నిర్వహించిన ముగ్గుల పోటీలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థినులు రంగురంగుల ముగ్గులతో తమ సృజనాత్మకతను, కళాత్మక నైపుణ్యాలను ప్రదర్శించారు. పల్లె జీవనం, రైతు సంస్కృతి, ప్రకృతి అందాలు ప్రతిబింబించే విధంగా వేసిన ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులు తెలుసుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని అన్నారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్, ప్రిన్సిపల్ గాలిపెల్లి ఈశ్వర్ కుమార్ బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యా బోధనతో పాటు సామాజిక రుగ్మతులను తొలగించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు

**అక్షర్ రేఖ ప్రతినిధి యాచారం జనవరి 3 2026** దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయురాలు దినోత్సవం గా ప్రకటించిన నేపథ్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనాల్లోని సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమమైన ఉపాధ్యాయుల దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ సి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని. జ్యోతి వజ్వలన చేసి సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సావిత్రిబాయి జయంతిని మాయల ఉపాధ్యాయుల దినోత్సవం గా జరుపుకుంటున్నామని దేశంలోనే తొలి మహిళ సంఘసంస్కర్తగా సావిత్రిబాయి అందించిన సేవలు జ్యూస్మరణీయమని అన్నారు. విద్య అజ్ఞానిని దూరం చేస్తుందని తెలియజేస్తూ బాలిక విద్యను ప్రోత్సహించారని మహిళల హక్కుల కోసం తన వంతు కృషి చేశారని తెలిపారు. మా నీళ్లను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు 195వ శతాబ్దంలో మన దేశంలో మహిళలకు చదువు నేర్పేందుకు ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని మాత్మ జ్యోతిరావు పూలే విశేషకు చేయగా ఆయన సహకారంతో సావిత్రిబాయి పూలే 18 48లో పూణేలో మహిళలకు మొట్టమొదటి పాఠశాలను ఏర్పాటు చేసి విద్యాబోధన చేశారన్నారు ఆమె స్ఫూర్తితో మహిళా ఉపాధ్యాయురాలు పుస్తకాల్లో పాఠశాలలో కాక విద్యార్థులకు జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో నేటికీ కొంతమంది బాల్య వివాహాలను చేస్తున్నారని సామాజిక రుక్మాతులను ఉపాధ్యాయులు తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు బాలికలు ఉన్నత విద్యాభ్యాసం కొనసాగించేలా ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలన్నారు ప్రైవేట్ పాఠశాల కంటే ప్రభుత్వ



పాఠశాలల్లో మెరుగైన బోధన అందించే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని అందుకే వీరంతా కృషి చేయాలని చెప్పారు. నాణ్యమైన విద్యను అందించాలని ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలుగా ఎంపికైన మీరంతా ఇంకా బాధ్యతతో విద్యను అందించాలని కొనియాడారు

## జనగాం జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్ ,

ఐడీఓసీ ( ఐ డి ఓ సి ), జనగాం లో నిర్వహిస్తున్న నెలవారీ ఈవీఎం డౌన్‌డౌన్ (మంత్లీ ఈవీఎం డౌన్ డౌన్ ) ప్రక్రియను స్వయంగా పరిశీలించారు



**జనగామ జిల్లా /అక్షర రేఖ) జనవరి3: జిల్లా ప్రతినిధి రసమల్ల మల్లేష్** /ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఈవీఎం గోడౌన్‌లో భద్రపరిచిన ఈవీఎం యూనిట్లు, వీవీప్యాట్‌లు, కంట్రోల్ యూనిట్లు, బాలట్ యూనిట్ల స్థితిగతులు, సీలింగ్ విధానం, రిజిస్టర్ల నిర్వహణ, సీసీటీవీ పర్యవేక్షణ, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ప్రతి నెలా చేపట్టే ఈవీఎం డౌన్‌డౌన్ ప్రక్రియను పూర్తి పారదర్శకతతో, నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈవీఎం గోడౌన్‌లో భద్రత అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, ఎలాంటి అలసత్వం లేకుండా నిబంధనల ప్రకారం రికార్డులు, లాగ్‌బుక్స్ నిర్వహించాలన్నారు. సీసీటీవీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూసుకోవాలని, భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నెలవారీ ఈవీఎం ప్రక్రియకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ కి అధికారులు వివరించారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియలు నిష్పక్షపాతంగా, విశ్వసనీయంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్ అధికారులకు సూచించారు.

## నేరాలకు పాల్పడితే షీట్ ఓపెన్ చేస్తాం

**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి హాబిల్ రెడ్డి జనవరి 03 :**



ఎస్పీ రాజేష్ చంద్ర యువత నేరాలకు పాల్పడితే వారిపై షీట్ ఓపెన్ చేస్తామని ఎస్పీ రాజేష్ చంద్ర హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా పలువురు పాత నేరస్తుల ఇళ్లకు వెళ్లి మాట్లాడారు. యువత మంచి మార్గంలో నడవాలని, నేరాలకు పాల్పడితే వారిపై షీట్ ఓపెన్ చేస్తామని ఎస్పీ రాజేష్ చంద్ర హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో పాత నేరస్తులు, అనుమానితుల గురించి శనివారం ఆరా తీశారు. దేవునిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని.. దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రామేశ్వర్‌పల్లి, శాబ్దిపూర్ తండాలో గతంలో చోరీలకు పాల్పడిన సస్పెక్ట్ షీటర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారిని పాపిలాన్ డివైస్ ద్వారా వారిని అక్కడే చెక్ చేశారు. గతంలో వారు చేసిన చోరీల వివరాలు, ప్రస్తుతం వారు ఏ పని చేస్తున్నారో, ఎలా జీవనం సాగిస్తున్నారని అనుమానితుల తల్లిదండ్రులతో మాట్లాడి ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వారి పిల్లలపై షీట్లు ఎందుకు ఓపెన్ చేయాల్సి వచ్చిందో వివరించారు.

## సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు



**రాయికల్ మండలం, ఇటిక్యాల గ్రామం, 3-1-26 అక్షర రేఖ న్యూస్** రాయికల్ మండలంలోని ఇటిక్యాల సాయిబాబా దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా సాయప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో పండితులు శివశంకర్ శర్మ ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ఘనంగా నిర్వహించారు. భక్తులు తమ మొక్కులను చెల్లించుకుని, పిల్లలు కుటుంబ సభ్యులు అందరూ క్షేమంగా ఉండాలని ఆ సాయిబాబాను వేడుకున్నారు.. అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. సాయప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలగందుల రమేష్, మహిపాల్ రెడ్డి, కొల్లూరీ వేణు, నాగిరెడ్డి, రవీందర్, నరేష్, రాజేశం, లక్ష్మయ్య, రమేష్, లింబాద్రిగౌడ్, మధు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు..

## ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలి

: జిల్లా కలెక్టర్...



**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి హాబిల్ రెడ్డి జనవరి 03** కామారెడ్డి: ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలి...జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్..మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఒక్కో వార్డు వారీగా ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలని అన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా ముసాయిదా జాబితాను ప్రదర్శించాలని, అభ్యంతరాలను స్వీకరించి సకాలంలో వాటిని పరిష్కరించాలని, జనవరి 10వ తేదీన తుది ఓటరు జాబితా వెలువరించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి, సదుపాయాలను పరిశీలించాలని అన్నారు. అవసరమైన చోట కనీస సౌకర్యాలు కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్, ర్యాంపు వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు.ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను తు. చ తప్పకుండా పాటించాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు.ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని గుర్తించి, శిక్షణ తరగతుల నిర్వహణకు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా అప్రమత్తతతో ఎన్నికల విధులను నిర్వర్తించాలని అన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.నోడల్ ఆఫీసర్లుగా నియమించబడ్డ అధికారులు తమతమ విధులను సక్రమంగా నిర్వహించాలని స్పష్టం చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లాలోని ఆర్డీవోలు, నాలుగు మున్సిపాలిటీల అధికారులతో సమీక్షిస్తూ ఇందిరమ్మ ఇండ్లు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ( అర్బన్), వీధి కుక్కల నియంత్రణ , శానిటేషన్, ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్,టాక్స్ కలెక్షన్ తదితర అంశాల పై రివ్యూ నిర్వహించి పురోగతి పై ఆరా తీశారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ మధు మోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ,సీఈఓ చందర్, ఎల్లారెడ్డి, కామారెడ్డి ఆర్డీవోలు పార్థ సింహ రెడ్డి,వీణ, కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి, బిచ్కుంద మున్సిపల్ కమిషనర్లు టౌన్ ప్లానింగ్ అధికారులు, మేనేజర్లు, రెవెన్యూ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. సంబంధిత వార్తలు పాఠశాల లో విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన..... పాఠశాల లో విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన..... కామారెడ్డి c 2 రోజుల క్రితం 24 ఘనంగా సావిత్రిబాయి జన్మదినోత్సవం వేడుకలు.. ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు సన్మానం..చీవష ఘనంగా సావిత్రిబాయి జన్మదినోత్సవం వేడుకలు.. ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు సన్మానం.. కామారెడ్డి c సుమారు 2 గంటల క్రితం 53 గవర్నర్ ను కలిసిన బీజేపీ సీనియర్ నాయకుడు పైడి ఎల్లారెడ్డి.. గవర్నర్ ను కలిసిన బీజేపీ సీనియర్ నాయకుడు పైడి ఎల్లారెడ్డి.. కామారెడ్డి c 2 రోజుల క్రితం 17 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్.. కామారెడ్డి c ఒక రోజు క్రితం 68 30 వాహనాలను సీజ్ : సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారి మధుకర్.. 30 వాహనాలను సీజ్ : సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారి మధుకర్.. కామారెడ్డి c 3 రోజుల క్రితం

## సావిత్రిబాయ్ యాఫూలే స్ఫూర్తితో



సిఐటియు జిల్లా అధ్యక్షులు ఉప్పేరు నరసింహ

**జోగులాంబ గద్వాల, జనవరి 03 (అక్షర రేఖ) :** సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా కార్మిక వర్గ పోరాటాలు ఉధృతం చేస్తామని సిఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక సిఐటీయు జిల్లా కార్యాలయంలో సావిత్రి బాయి పూలే గారి 195వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీలకు అన్ని రంగాలలో సమాన హక్కులు, అవకాశాల కోసం చివరి శ్వాస వరకు పోరాడిన మహోన్నత శక్తి సావిత్రి బాయి పూలే అని కొనియాడారు.మనువాదులు మత విశ్వాసాలను రుద్దుతూ నిరక్షరాస్యత,మూఢనమ్మకాలు అజ్ఞానం పీడిస్తున్న ఆనాటి కాలంలోనే బ్రాహ్మణ ఆధిపత్య సమాజానికి వ్యతిరేకంగా సాంప్రదాయ వాదుల నిర్బంధాలు, నిరంకుశ దాడులను ఎదిరించి స్త్రీ విద్య కోసం తన జీవితాన్ని ధారపోసారని కొనియాడారు. ఆనాడే బాలికల కోసం పాఠశాలలు స్థాపించి ఎంతో మంది మహిళలకు ఆసరాగా నిలిచారని గుర్తు చేశారు.ప్లేగు వ్యాధితో అల్లాడుతున్న ప్రజలను తన సొంత బిడ్డలుగా ఆదరించి మిషనరీలు స్థాపించి బాధిత కుటుంబాలకు అండగా నిలిచారని అన్నారు.ఇప్పటికీ మహిళలపై సామాజిక, ఆర్థిక, రాజకీయ దోపిడీ ఆగడం లేదన్నారు.సమాజంలో లింగ వివక్షత ఇంకా తొలగిపోలేదని,అట్టడుగు కులాలకు చెందిన స్త్రీలు సమాజంలో గౌరవప్రదమైన హోదాకు నోచుకోవడం లేదన్నారు.ప్రభుత్వాలు మహిళలకు కనీస వేతనాలు ఇవ్వకుండా వారిని శ్రమ దోపిడీకి గురి చేస్తున్నాయని విమర్శించారు.రాజకీయ రంగంలో పురుషుల పరోక్ష పెత్తనం పెరిగి రిజర్వేషన్ల అర్థమే మారిపోయిందని అన్నారు. విద్య ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని అనాడు సావిత్రి బాయ్ పూలే ఆశిస్తే, నేటి ప్రభుత్వాలు విద్యను ప్రైవేటీకరించి విద్యకు ప్రజలను దూరం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్,స్కీం వర్కర్ల పేరుతో కార్మికులకు సమాన పనికి సమాన వేతనాలను సాధించడం కోసం మహిళలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సునీత,ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షులు పద్మ, కేబి సునీత, లక్ష్మి, పద్మ, సునీత, జయమ్మ,శ్రీదేవి, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక అసమానతలపై సావిత్రిబాయ్ పూలే పోరాటం



**జోగులాంబ గద్వాల, జనవరి 03(అక్షర రేఖ) :** అంతరాలు లేని సమాజం కోసం సామాజిక అసమాన తలపై సావిత్రిబాయ్ పూలే అలుపెరుగని పోరాటం చేశారని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రాజు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆశన్న తెలిపారు. శనివారం మానవపాడు మండల కేంద్రంలో గాంధీ సెంటర్లో సావిత్రిబాయి పూలే 195వ జయంతిని కెవిపిఎస్ మండల అధ్యక్షుడు మధు ఆధ్వర్యంలో నిర్వహించారు. సావిత్రిబాయ్ పూలే చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహారాష్ట్ర నయాగౌ గ్రామంలో 1831 జనవరి మూడున సావిత్రిబాయి పూలే జన్మించారని అన్నారు.భర్త సహకారంతో భారతదేశంలో అట్టడుగు కులాల మహిళల విద్యాభివృద్ధికి కృషిచేసి భారత దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా నిలిచారని కొనియాడారు. ఆమె అందించిన స్ఫూర్తితో ఆమె ఆశయాల కోసం పోరాటం కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్, శేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు



**జనగామ జిల్లా అక్షర రేఖ జనవరి 3: జిల్లా ప్రతినిధి రాస మల్ల మల్లేష్** జనవరి 01 నుండి జనవరి31) లలో భాగంగా జనగామ జిల్లా రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో రవాణా శాఖ కార్యాలయం-జనగామ లో లారీ, క్యాబ్, ఆటో డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డ్రైవర్లకు హెల్త్ చెకప్, రక్త పరీక్షలు మరియు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ రవాణా అధికారి, డి ఎం హెచ్ ఓ మల్లికార్జున్, జిల్లా ఆర్టిఏ మెంబర్ అభి గౌడ్, ఏఎం విఐ లు మహేష్ గౌడ్, శ్వేత మరియు వైద్య సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారుద

## సావిత్రి భాయ్ పూలే ఆశయాలను కొనసాగించాలి

రఘునాథపల్లి:



రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దా శనివారం తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు, గొప్ప సంఘసంస్కర్త, రచయిత్రి, సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సావిత్రి భాయ్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ ఉప సర్పంచ్ ఎడ్ల బాలరాజు మాట్లాడుతూ సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి అణగారిన వర్గాల్లో ముఖ్యంగా స్త్రీల విద్యా వ్యాప్తి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రి భాయ్ పూలే అని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు జీడికంటి నాగరాజు, ఎడ్ల భార్గవి, మారపాక ఇందిరా, సింగాపురం అఖిల్, పంచాయతీ కార్యదర్శి కవిత, సి ఎ సంఖ్య పుష్ప, అంగన్వాడి టీచర్ యాదలక్ష్మి, రజిత, ఆశ వర్కర్స్ అనిత, సరస్వతి, రాజ్యలక్ష్మి,అల్లా రవి, కొయ్యడ యాదగిరి ,తదితరులు పాల్గొన్నారు.

## ఫైనాన్స్ రుణం తీరిపోయినా చెల్లించాలని వేధింపులు..

బాధితుడి ఆందోళన..

ఫైనాన్స్‌లో తీసుకున్న రుణం తీరిపోయినప్పటికీ థర్డ్ పార్టీ వ్యక్తులు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఓ బాధితుడు వాపోయాడు. ఈ క్రమంలో సంబంధిత ఫైనాన్స్ కంపెనీ బ్రాంచ్ కార్యాలయంలో ఆందోళన చేపట్టాడు



**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి హాబిల్ రెడ్డి జనవరి 03** ఫైనాన్స్ కంపెనీలో తీసుకున్న రుణం తీరిపోయిందని, ఎన్‌వోసీ ఇచ్చినా థర్డ్ పార్టీ వ్యక్తులు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఓ బాధితుడు వాపోయాడు. ఈ క్రమంలో సంబంధిత ఫైనాన్స్ కంపెనీ బ్రాంచ్ కార్యాలయంలో ఆందోళన చేపట్టాడు. వివరాల్లోకి వెళ్తే..కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండాకు చెందిన ఇస్లావత్ రాజు 2020లో కామారెడ్డి మున్సిపాలిట పరిధిలోని ఓ ఫైనాన్స్ కంపెనీలో రూ.7 లక్షల రుణం తీసుకున్నాడు. రెండు నెలల క్రితమే ఫైనాన్స్ రుణం పూర్తిగా చెల్లించడంతో కంపెనీ నుంచి ఎన్‌వోసీ కూడా వచ్చింది. అయితే రుణం ఇంకా చెల్లించాలంటూ నెలన్నర క్రితం కామారెడ్డి పట్టణంలో కంపెనీకి సంబంధం లేని ఐదుగురు వ్యక్తులు తన కారు ఆపి తనపై దాడికి పాల్పడ్డారని బాధితుడు ఆరోపించాడు. దీంతో వారిని పోలీసులకు పట్టించామని తెలిపారు. అయినప్పటికీ మరోసారి మేడ్చల్‌లో కారు ఆపారని, గట్టిగా మాట్లాడితే వెళ్లిపోయారని పేర్కొన్నాడు. మూడోసారి హైదరాబాద్‌లోనూ కూడా కారు ఆపారని చెప్పాడు.

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన మోటార్ సైకిల్ ర్యాలీ

**అక్షరారేఖ..కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ ని జిల్లా పోలీస్ కార్యాలయం నుండి జెండా ఊపి ఎస్పీ నితిక పంత్ ప్రారంభించగా, సబ్ జైలు, పోలీస్ స్టేషన్, కె.బి చౌక్ మీదుగా బస్టాండ్ వరకు కొనసాగి, తిరిగి కె.బి చౌక్ నుండి జిల్లా పోలీస్ కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా ఎస్పీ నితికా పంత్ , ఆసిఫాబాద్ ఎఎస్పీ చిత్తరంజన్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ..., రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో కీలకమని తెలిపారు. హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, రోడ్డు భద్రతపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు పోలీస్ శాఖ రవాణా శాఖ రెవెన్యూ శాఖ మరియు ఇతర శాఖల సమన్వయంతో నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ నితికా పంత్ మాట్లాడుతూ..., నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల అనేక విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ కచ్చితంగా ధరించి, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజల భద్రత మరియు రక్షణ ప్రధాన ధ్యేయంగా పోలీస్ శాఖ పనిచేస్తుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజనగర్ డిఎస్పీ వాహిదుద్దీన్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజమల్లు, ఆసిఫాబాద్ సిఐ బాలాజీ వరప్రసాద్, వాంకిడి సీఐ



సత్యనారాయణ, కాగజనగర్ టౌన్ సీఐ ప్రేమ్ కుమార్, ఆర్.ఐ లు అంజన్న, విద్యాసాగర్, ఎస్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, ఇతర శాఖలకు చెందిన అధికారులు, స్పెషల్ పార్టీ సిబ్బంది, మహిళ పోలీస్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈరోజు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘ సంస్కర్త,



**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి హోబిల్ రెడ్డి జనవరి 03** మహిళలకు సమాన హక్కులు ప్రసాదించి,పేదలకు మరియు బహుజనులకు మహిళలకు చదువులు చెప్పి, సతి సహగమనం అలాగే మహిళలు కేవలం ఇంట్లో మాత్రమే ఉండి ఇంటి పనులు మాత్రమే చేయాలి అనే మనువాదపు రోజులనుండి ఈరోజు పార్లమెంట్ లోకీ తీసుకెళ్లే దిశగా అడుగులు నేర్పించినటువంటి మహా తల్లి సావిత్రి బాయి పూలే గారి జయంతి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేయండం జరిగింది.. ఈ కార్యక్రమం లో సర్పంచ్ కూచని శేఖర్ గారు ఉప సర్పంచ్ సత్యం యాదవ్ గారు పంచాయతీ సెక్రటరీ గారు పాలకవర్గం అలాగే అంబేద్కర్ సంఘమ్ సభ్యులు, తోట బాలరాజు, జప్త. నారగౌడ్, బెస్త రాజు, నండేది రమేష్,శంకర్ బాబు,అక్కెం రమేష్,బెల్లి నర్సింలు,నిజాంపేట్ శ్రీనివాస్,శివుని గౌడ్, ప్రకాష్ గౌడ్,చెప్యాల లక్ష్మణ్, సైదోళ్ల రాజనర్సు, బాలఎల్లయ్య,దెబ్బటి రవి,గంధం శ్రీను, గందం శంకర్, మంద ప్రశాంత్,బెల్లి విజయ్ గౌడ్,ఎరుకల శంకర్, మంద శోభన్,చాకలి నాగరాజు, భాశెట్టి నర్సింలు, దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది ఈరోజు పల్వంచ గ్రామ పంచాయతీ కి వచ్చిన డివిజనల్ పంచాయతీ అధికారి గారికి మరియు మండల్ పంచాయతీ అధికారి గారికి గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ పాలకవర్గం సభ్యులు సన్మానం చేయడం జరిగింది

## పంచాయతీ కార్యదర్శుల ఫోరం ఎన్నిక

కామారెడ్డి జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. పట్టణంలోని టీఎన్జీవోస్ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు.



**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి హోబిల్ రెడ్డి జనవరి 03** జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం నూతన కార్యవర్గాన్ని టీఎన్జీవోస్ కార్యాలయంలో శనివారం ఎన్నుకున్నారు. ఎన్నికల్లో భాగంగా అన్ని పదవులకు ఒకటి చొప్పున నామినేషన్ వచ్చినందున.. కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి టీఎన్జీవోస్ కామారెడ్డి అర్బన్ ఉపాధ్యక్షుడు భక్తవత్సలం ప్రకటించారు. ఫోరం జిల్లా అధ్యక్షుడిగా మహేష్ గౌడ్.. ఫోరం కార్యవర్గం నూతన జిల్లా అధ్యక్షుడిగా మహేష్ గౌడ్, సహాధ్యక్షుడిగా శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్, జిల్లా కోశాధికారిగా అల్లాడి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ, పబ్లిసిటీ సెక్రెటరీ, ఆఫీస్ సెక్రెటరీ, జిల్లా ఈసీ మెంబర్ల కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నాగరాజు, జిల్లా సహాధ్యక్షుడు చక్రధర్, జిల్లా కోశాధికారి దేవరాజు, టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ఈసీ మెంబర్ శివకుమార్, సంయుక్త కార్యదర్శి రమణ కుమార్, జిల్లా ఈసీ మెంబర్ దత్తాద్రి, అర్బన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సృజన్, జిల్లా పంచాయితీ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే సామాజిక సంఘ సంస్కర్త

జిల్లా విద్యాధికారి కె.విజయలక్ష్మి
యుటిఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు




**జోగులాంబ గద్వాల, జనవరి 03 (అక్షర రేఖ) :** సావిత్రిబాయి పూలే సామాజిక సంఘ సంస్కర్త, విద్యావేత్త, కవయిత్రి అని జిల్లా విద్యాధికారి కె.విజయలక్ష్మి కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జోగులాంబ గద్వాల జిల్లా ఆధ్వర్యంలో అలంపూర్ చౌరస్తా లోని వైష్ణవి పాఠశాలలో శనివారం సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి కె. విజయలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ... సావిత్రిబాయి పూలే ఒక విద్యావేత్త,కవయిత్రి, సామాజిక సంఘ సంస్కర్త అని కొనియాడారు.సావిత్రిబాయి పూలే కుల, మత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అన్నారు.మహిళల హక్కుల కోసం పోరాటం చేసిన ఘనత వీరికే దక్కుతుందన్నారు.ఈ సందర్భంగా 80 మంది మహిళా ఉపాధ్యాయులను సన్మానించి వారికి సావిత్రిబాయి పూలే జయంతి శుభాకాంక్షలు తెలిపారు.80 మంది ఉపాధ్యాయులను సన్మానించడం ఒక టీఎస్ యుటిఎఫ్ కే సాధ్యమని కొనియాడారు. సామాజిక ఉద్యమస్ఫూర్తి కలిగిన ఏకైక సంఘం యుటిఎఫ్ అని తెలిపారు. పెద్ద ఎత్తున దాదాపు వందమంది ఉపాధ్యాయులను సమీకరించిన టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీని డిఇఓ అభినందించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి.రమేష్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1848 సంవత్సరం తన భర్తతో కలిసి బాలికల కోసం పూణేలో మొదటి పాఠశాలను ప్రారంభించారని తెలిపారు.ఈ పాఠశాల నడపడం అగ్రవర్ణాల వారికి నచ్చలేదని,ఆమె పాఠశాలకు వెళ్లే దారిలో ఆమెపై బురద జల్లడం,రాళ్లు విసరడం, దూషించడం చేశారని అన్నారు.బెదరకుండా మొక్కవోని ధైర్యంతో దేశంలో బాలికల విద్య కోసం పునాది వేసిన ఘనత సావిత్రిబాయి పూలేకే దక్కుతుందన్నారు. ఈసమావేశంలో ఉండవెల్లి, మనోపాడు, అలంపూర్, వడ్డేపల్లి, రాజోలి, ఐజ మండలాల విద్యాధికారులు శివప్రసాద్, అశోక్ కుమార్, నరసింహ, రాములు, భగీరథ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు హేమలత, అనిత భాయ్, సువార్తమ్మ పాల్గొని మాట్లాడారు.సావిత్రి బాయి పూలే మహిళల విద్య కోసం, హక్కుల కోసం చేసిన పోరాటం గురించి వారు వివరించారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.గోపాల్, ఉపాధ్యక్షులు కుమార్ నాయుడు, జిల్లా కార్యదర్శులు రాజశేఖర్, బీసన్న, రాముడు, నరేష్, మునిస్వామి, వెంకట్ రాముడు,, వెంకటస్వామి, మహిళా ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కుటుంబసభ్యులనుపరామర్శించిన మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి



**జగిత్యాల, జనవరి03, అక్షరరేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంఅల్లీపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ ఇంతియాజ్ కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో యాక్సిడెంట్ జరిగి చికిత్స పొందుతూ మరణించడం వల్ల వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి తో పాటు గ్రామ సర్పంచ్ గౌతమి వెంకటేష్ 8వ వార్డ్ మెంబర్ అనుమల్ల రాజ్ కుమార్,13వ వార్డ్ మెంబర్ అత్తినేని వనిత, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు


## సావిత్రిబాయి పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

తెలంగాణ చౌక్‌లో ఘనంఘ
యువజన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు
బీసీ యువజన సంఘం జిల్లా
ఉపాధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్



**కరీంనగర్ బ్యూరో, జనవరి 03, అక్షర రేఖ :**భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, గొప్ప సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని కరీంనగర్ జిల్లాలో బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ చౌక్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొని శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే భారతీయ సమాజ చరిత్రలో చిరస్మరణీయమైన వ్యక్తిత్వమని పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే సతీమణిగా ఆయనతో కలిసి కుల, మత, లింగ వివక్షలకు వ్యతిరేకంగా పోరాటం చేసి, అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలన్నారు. ఆధునిక విద్య ద్వారానే మహిళా విముక్తి, సామాజిక మార్పు సాధ్యమని నమ్మి, 1848 జనవరి 1న పూణేలో దేశంలోనే తొలి బాలికల పాఠశాలను ప్రారంభించారని గుర్తు చేశారు. ఆ రోజుల్లో మహిళలకు విద్య అనేది పాపంగా భావించిన సమాజంలో, ఎన్నో అవమానాలు, దాడులు, అవరోధాలను ఎదుర్కొంటూనే బాలికల విద్య కోసం ఆమె అచంచలంగా పోరాటం చేశారని తెలిపారు. కులవ్యవస్థకు, పితృస్వామ్య ఆలోచనలకు వ్యతిరేకంగా శూద్రులు, అస్పృశ్యులు, మహిళల సమాన హక్కుల కోసం సావిత్రిబాయి పూలే చేసిన పోరాటం నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. మహిళా విద్య, సామాజిక సమానత్వం, మానవత్వమే ఆమె జీవిత ధ్యేయమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను విద్యార్థులు, యువత ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన నివాళి అవుతుందని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ చౌక్‌లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి బీసీ యువజన సంఘం నాయకులు ఘనంగా నివాళులు ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వర్, ఆర్గనైజేషన్ సెక్రటరీ లింగంపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొని శ్రీనివాస్, బీసీ సంఘం నాయకులు, విద్యార్థులు, యువజనులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో ఘనంగా సావిత్రిబాయి పూలే 195వ జయంతి మరియు మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**జగిత్యాల్ జిల్లా,3-01-26 అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ వయోవృద్దులు, వికలాంగులు మరియు ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్లో శనివారం నివాళులు అర్పించి, జిల్లా ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతి మరియు మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపుతూ జిల్లా ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను అభినందించారు. సావిత్రిబాయి పూలే 1831లో మహారాష్ట్రలోని నైగావ్‌లో జన్మించారు. తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి, ఆమె భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా మరియు బాలికల విద్య కోసం అవిశ్రాంత న్యాయవాదిగా మారడానికి సామాజిక అడ్డంకులను అధిగమించింది. ఆమె జీవితం వలస భారతదేశంలో మహిళల హక్కులు, దళిత సాధికారత మరియు సామాజిక న్యాయం కోసం ప్రారంభ పోరాటానికి ప్రతీక అని అన్నారు. ప్రపంచ దేశాల మన్ననలు పొందిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ, తెలంగాణ రాష్ట్రం రావడంలో స్పీకర్ మీరా కుమారి, బిజెపి నాయకురాలు సుష్మా స్వరాజ్ లను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో మహిళాభ్యున్నతి కొరకు సాధికారత కొరకు ఎన్నో మహిళా సంక్షేమ పథకాలు అందిస్తున్నందున మహిళలు సద్వినియోగం చేసుకోని అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు కష్టపడి విద్యా రంగంలో మన జిల్లాను అగ్రగామిగా నిలపాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 195వ జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లా ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను అభినందించారు. సావిత్రిబాయి పూలే జీవితం మహిళలకు ఎంతగానో ఆదర్శనీయమని ఇప్పుడు ఉన్నటువంటి మహిళ ఉపాధ్యాయులు, ఇతర మహిళ అధికారులు అందరు కూడా ఇదేవిధంగా సమాజానికి తమ వంతు సహకారం అందించి సమాజ పురోగతికి పాటుపడాలని ఆకాంక్షించారు. మహిళలు విద్యా పరంగా మరియు వివిధ రంగాల్లో సాధికారికత సాధించే విధంగా ముందుకు వెళ్లాలని కోరారు. ప్రభుత్వం మహిళభివృద్ధి కోసం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అవార్డు పొందిన మహిళ ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలిపారు. మరింత ఉత్సాహంగా సేవలు అందించాలని ఆకాంక్షిచారు. అనంతరం జిల్లాలోని 20 మంది ఉత్తమ మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత (రెవెన్యూ ) అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) బి.రాజ గౌడ్, డిప్యూటీ ట్రైని కలెక్టర్, డి ఈ ఓ రాము మరియు తదితరులు పాల్గొన్నారు

## మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డిని కలిసిన రుద్రారం గ్రామ వార్డ్ సభ్యులు...



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, జనవరి 03 (అక్షర రేఖా న్యూస్):** ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన శంకరంపేట్ ఆర్ మండలంలోని రుద్రారం గ్రామ నూతన వార్డ్ సభ్యులు మాజీ సర్పంచ్ మంచాల. లక్ష్మణ్ తో కలసి మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మదేవేందర్ రెడ్డిని శనివారం వారి నివాసం హైదరాబాద్ కొంపల్లిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా పద్మ దేవేందర్ రెడ్డి రుద్రారం గ్రామ వార్డ్ సభ్యులు కొంగరి. సత్యం, చేవెళ్ల.దుర్గయ్య, కర్రే.లాలు, ఆకుల. ప్రవీణ్ కుమార్ సుండు. బాలమ్మ స్వామిలను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.ఈ సందర్బంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ. .ఎన్నికల్లో గెలవడం ఒక బాధ్యతగా తీసుకొని ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలందించాలని వార్డ్ సభ్యులకు సూచించారు.

## సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు కోసం సంతకాల ఉద్యమానికి శ్రీకారం

--పవన్ కళ్యాణ్‌తోనే తొలి సంతకం
--జనసైనికుడు సట్ట సతీష్ ప్రత్యేక చొరవ




**జగిత్యాల టౌన్, జనవరి 03,అక్షర రేఖలు రిపోర్టర్ కపిల్** సనాతన ధర్మ పరిరక్షణకై ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపునకు స్పందిస్తూ జగిత్యాల జిల్లాకు చెందిన జనసైనికుడు సట్ట సతీష్ సంతకాల సేకరణ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.పవన్ కళ్యాణ్ కొండగట్టుకు రానున్న విషయం తెలుసుకున్న సట్ట సతీష్, ఈ ఉద్యమానికి తొలి సంతకం ఆయనే చేయాలని సంకల్పించారు. అందులో భాగంగా శనివారం పవన్ కళ్యాణ్‌ను కలసి సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు కోరుతూ నిర్వహిస్తున్న సంతకాల ఉద్యమంలో తొలి సంతకాన్ని ఆయనతో తీసుకున్నారు.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ సట్ట సతీష్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ, సనాతన ధర్మ పరిరక్షణకు చేపడుతున్న ఈ కార్యక్రమం అభినందనీయమని ప్రశంసించారు.కాగా, గతంలో జనసేన పార్టీ అధికారంలోకి రావాలనే సంకల్పంతో సట్ట సతీష్ చెప్పులు వేసుకోకుండా ఏడాదికి పైగా దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే. పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి అధికారంలోకి వచ్చిన అనంతరం మాత్రమే ఆయన తన దీక్షను విరమించారు.

## చుక్కాపూర్ గ్రామం లో చదువుల తల్లి,భారత దేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతి“ ఉత్సవాలు



**కామారెడ్డి అక్షర రేఖప్రతినిధి హోబిల్ రెడ్డి జనవరి 03** మాచారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామం లో సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ అందర వార్డ్ నెంబర్లు ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ వేలాది సంవత్సరాలుగా భారత సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రజలకు విద్య నిరాకరించబడిన రోజుల్లో,అలాగే ఉన్నత వర్గాలతో సహా మహిళా లోకం అంతటికీ విద్య నిరాకరించబడిన కాలంలో మహిళా విద్య ఆవశ్యకతను గుర్తించిన మహనీయులు “మహాత్మా జ్యోతిరావు పూలే ఆనాడు ఉన్న కట్టుబాట్లను తెంపుకుని స్వతహాగా నిరక్ష్యరాస్యురాలు అయిన తన శ్రీమతి సావిత్రి బాయి పూలే గారికి ఇంట్లోనే చదువు చెప్పి... తనతో పూణే పట్టణంలోని మొదటి పాఠశాలను 1848 లోనే స్థాపించారు. మహిళకు విద్య నేర్పడం ఏంటని ఆ కుటుంబంపై తీవ్రమైన ఒత్తిడి తెచ్చారు, దాడులు చేశారు, ఎన్నో అవమానాలకు గురి చేశారు. సావిత్రి బాయి పూలే పాఠశాలకు వెళ్లే సమయంలో పేడతో కొట్టినా కూడా తమ ప్రయత్నాన్ని ఆపలేరు. ఆనాడు ఆ మహనీయ దంపతులు సమాజంలో మార్పు కోసం తమ జీవితాలను ఫణంగా పెట్టి పోరాడిన ఫలితంగానే నేడు భారత సమాజంలోని మహిళా లోకం అన్ని రంగాల్లోనూ విద్య ఉద్యోలలో ఈరోజు ఈ స్థితిలో ఉన్నారనీ గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నిర్ణీత వేగ పరిమితుల్లో వాహనాలు నడుపుతూ రోడ్డు భద్రత నియమాలంంంను పాటించాలి

:అదనపు ఎస్పీ ఎస్. మహేందర్

**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, జనవరి 03(అక్షర రేఖా న్యూస్):** శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పరేడ్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ పరేడ్‌కు హాజరై గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పరేడ్‌ను పరిశీలించి, అధికారులు మరియు సిబ్బందికి విధి నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన, శారీరక దృఢత్వం (ఫిజికల్ ఫిట్‌నెస్) ఎంతో అవసరమని సూచనలు చేశారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. అనంతరం రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించి, నిర్ణీత వేగ పరిమితుల్లో వాహనాలు నడుపుతూ రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించాలని సూచించారు. చివరగా జిల్లా అదనపు ఎస్పీ శ్రీ



ఎస్. మహేందర్ గారు సిబ్బందితో కలిసి ఈ క్రింది రోడ్డు భద్రత ప్రతిజ్ఞను పఠనం చేశారు - నేను భారతదేశ పౌరుడిగా, మోటారు వాహనముల చట్టంలో పొందుపరచిన రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తానని, ఇతరుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని తోటి రోడ్డు వినియోగదారులను గౌరవిస్తానని, రోడ్డు ప్రమాదాలు



జరగకుండా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతఃకరణశుద్ధితో నిర్వహిస్తానని, రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించనని, ప్రజలందరూ మన రోడ్లపై సురక్షితంగా ప్రయాణం చేయడానికి సహకరిస్తానని దృఢసంకల్పంగా ప్రమాణం చేస్తున్నాను అని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు శ్రీ ప్రసన్న కుమార్, శ్రీ రంగా నాయక్, సీఐలు శ్రీ మహేష్, శ్రీ కృష్ణమూర్తి, ఎస్ఐలు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శంకుస్థాపన గద్దే నిర్మాణ ప్రదేశం పరిశీలించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జనవరి 3** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ ఆటో నగర్ 30వ వార్డు నందు సీసీ రోడ్డు నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి చే శంకుస్థాపనకు గద్దే నిర్మాణానికి స్థల పరిశీలనలో భాగంగా ఈరోజు మున్సిపల్ ఏఈ తో కలిసి స్థలాన్ని పరిశీలించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ కార్యక్రమంలో వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్. పి. చారీ, ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న, కళ్లెం శేషి రెడ్డి,కేసిరెడ్డి సురేష్ రెడ్డి, సుంకర రమేష్,కొక్కు రాజు,భద్ర చారీ మరియు ఆటో నగర్ కో-ఆపరేటివ్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దగోపతి గ్రామపంచాయతీలో మిషన్ భగీరథ త్రాగే నీరుపై గ్రామపంచాయతీ ప్రజలు ఇబ్బందులు పడుతుండగా విషయాన్ని తెలుసుకున్న కొనిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊటుకూరి రంజిత్ ఉన్నత అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు,



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జనవరి 3** ఈరోజు అనగా కొనిజర్ల మండల కేంద్రంలో పెద్దగోపతి గ్రామపంచాయతీలో మిషన్ భగీరథ ఆపరేటర్ నిర్లక్ష్యం వల్ల పెద్దగోపతి గ్రామపంచాయతీలో ఉన్న మిషన్ భగీరథ ట్యాంక్ ఓవర్ ఫ్లో అయ్యి సుమారు పది ఎకరాలు మొక్కజొన్న తడిచే అంత నీళ్లు వృధాగా వెళుతున్నాయి ఎన్నోసార్లు అధికారులకు చెప్పిన మిషన్ భగీరథ ఆపరేటర్ పై యాక్షన్ తీసుకోక పెద్దగోపతి గ్రామపంచాయతీలో మిషన్ భగీరథ త్రాగే నీరు లేక ఇబ్బందులు పడుతుండగా ఎన్నోసార్లు ఉన్నత అధికారుల దగ్గరికి తీసుకువెళ్లిన ప్రయోజనం లేదు కావున మా పెద్ద గోపతి గ్రామపంచాయతీ లో త్రాగే నీరు సమస్య లేకుండా మిషన్ భగీరథ నీళ్లు సౌకర్యంగా వచ్చేటట్టు ఉన్నత అధికారులు మిషన్ భగీరథ ఆపరేటర్ పై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము, ఇది కొత్త కాదు రెండు ఎకరాల రైతు తడకమల్ల గురవయ్య మొక్కజొన్న విత్తనాలు పెట్టగా మిషన్ భగీరథ నీళ్లు ఓవర్ ఫ్లో అయ్యి విత్తనాలు కొట్టక పోగా ఆ రోజు కూడా మిషన్ భగీరథ నీళ్లు ఓవర్ ఫ్లో అయ్యి మిషన్ భగీరథ పెద్దగోపతి గ్రామపంచాయతీలో పెద్ద వాటర్ ట్యాంక్ దగ్గర ఎస్సీ స్మశాన వాటికలో తీసిన సుమారు 50 లక్షలు రూపాయలు అక్రమంగా తీసిన గుంట నిండిపోయి సుమారు పది ఎకరాలు తడిచే అంత నీళ్ళు వృధాగా పోతుండగా గ్రామ ప్రజలు నీటి సమస్యపై తగు వినతి అధికారులకు అందజేసినారు కావున మా పెద్దగోపతి గ్రామపంచాయతీ గ్రామపంచాయతీ ప్రజలపై దృష్టిఉంచి ఖమ్మం జిల్లా కలెక్టర్ మరియు కొనిజర్ల ఎంపీడీవో దృష్టి పెట్టి పెద్దగోపతి గ్రామపంచాయతీ మిషన్ భగీరథ నీళ్లు సౌకర్యంగా అందేటట్టు గ్రామ ప్రజలు కోరుచున్నారు

## శనివారం ఉపాధ్యాయ అర్హత పాత్య పరీక్షా కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ రాహుల్ రాజ్...

**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, జనవరి 03(అక్షర రేఖా న్యూస్):** శనివారం జిల్లాలోని నర్సాపూర్ బి వి ఆర్ ఐ టి కాలేజీలో టెట్ ఎగ్జామ్ సెంటర్ ను సంబంధిత ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్, ఉపాధ్యాయ అర్హత పరీక్ష అబ్జర్వర్స్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టెట్ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించామని, జిల్లాలో 200మంది అభ్యర్థులు దీనికి దరఖాస్తు చేసుకున్నారని, బివి.ఆర్..ఐ.టి కళాశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయగా ఉదయం , మధ్యాహ్నం రెండు విడతలలో పరీక్ష నిర్వహించగా 200 మంది హాజరు కావాల్సి ఉండగా 95 మంది హాజరయ్యారన్నారు వారిలో 65 మంది మొదటి పేపర్‌కు హాజరు కాలేదని, రెండవ పేపర్‌కు 40 మంది హాజరు కాలేదని ఆయన తెలిపారు.




ఈరోజు రేపు, పరీక్ష జరగనుంది అని వివరించారు. జిల్లాలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష ప్రశాంతంగా నిర్వహించామని పేర్కొన్నారు

## ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పై దుష్ప్రచారాన్ని ఆపాలి

ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐలినేని మల్లిఖార్జునరెడ్డి.

జనవరి 11న లక్ష మంది తో హనుమకొండ లో రాష్ట్ర స్థాయి ఓసి ల సింహగర్జన సమరభేరి

**జమ్మికుంట, జనవరి 03, అక్షర రేఖ :** రాజ్యాంగ బద్దంగా ఏర్పడ్డ 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై అసత్య ప్రచారాలు చేస్తున్న కుట్రలను సాగానివ్వబోమని, దీనిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐలినేని మల్లిఖార్జున రెడ్డి పిలుపునిచ్చారు. జనవరి 11న వరంగల్ లో నిర్వహించ తలపెట్టిన ఓసి ల సింహగర్జన సభకు సంబంధించిన ఏర్పాట్లపై హస్నాబాద్ లో శనివారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఓసి ఐకాస జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు, మాట్లాడుతూ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ బద్దంగా ఏర్పడ్డ 10 శాతం ఈడబ్లూఎస్ రిజర్వేషన్ల పై రాజకీయ పబ్బం కోసం కొన్ని దుష్ట శక్తులు ఆయా కులాల్లోని ప్రజలను మభ్య పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వార్ధ రాజకీయ ప్రయోజనాల ఓటు బ్యాంక్ రాజకీయాలతో ఓసి లను పలుచన చేయాలనే కుయుక్తులను సాగనివ్వబోమని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఓసి లకు నేటికీ రాజకీయ రిజర్వేషన్లు లేక తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని, మొన్నటి స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో సైతం ఎదుటివారి ఆర్థిక అంగ బలం ముందు ఓసి అభ్యర్థులు సరితూగ లేక జనరల్ స్థానాల్లో కనీసం 50శాతం సీట్లు కూడా ఆవేదన వ్యక్తం చేశారు. ఓటుబ్యాంకు రాజకీయాలతో ఓసిలకు నేటికీ తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. తాము ఎవరికీ వ్యతిరేకం కాదని అన్ని వర్గాల ప్రజలకు అన్ని రంగాల్లో




సమన్యాయం జరగాలన్నదే తమ ఓసి జేఏసీ ధ్యేయమని పేర్కొన్నారు. అందుకే రాజకీయ రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం ఓసి లకు కల్పించాలని రామారావు డిమాండ్ చేశారు. ఓసి ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు విద్యా ఉద్యోగ పోటీ పరీక్షలలో వయోపరిమితిని పెంచాలని , ఈడబ్ల్యూఎస్ వారికి కేటాయించిన మిగిలిపోయిన బ్యాక్ లాగ్ పోస్టులను ఆ వర్గాల వారితోనే వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి 10 లక్షల ఆదాయ పరిమితి పెంచాలని డిమాండ్ చేశారు. టెట్ అర్హత పరీక్ష మార్కులను ఈడబ్ల్యూస్ వర్గాలకు 90 నుంచి 70 మార్కులకు తగ్గించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని కోరారు. తమ డిమాండ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లేందు కోసం జనవరి నెల 11న సాయంత్రం 3 గంటలకు హన్మకొండలోని ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్ లో రాష్ట్ర ఓసి జేఏసీ ఆధ్వర్యంలో లక్ష మందితో నిర్వహించతలపెట్టిన ఓసి ల సింహగర్జన భారీ బహిరంగ సభకు ఓసి వర్గీయులందరూ రాజకీయాల కతీతంగా తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బహిరంగ సభకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ప్రచార సామగ్రిని సమావేశంలో నిర్వాహకులకు అందజేశారు. నాయకులు రేమిడి వెంకట్ రాంరెడ్డి, రవీందర్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి, పాండు రంగం, తిరుపతిలతో పాటు హుస్నాబాద్ డివిజన్ ఓసి ఐకాస నాయకులు పాల్గొన్నారు.

## మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ కామెంట్స్..

ఖమ్మం జిల్లాలో హత్య రాజకీయాలకు పెట్టిందే పేరు సిపిఎం పార్టీ: జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్** మధిర టౌన్, జనవరి 3 ఖమ్మం జిల్లా లో హత్య రాజకీయాలకు పెట్టింది పేరు సిపిఎం పార్టీ అని అన్నారు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ. శనివారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ భట్టి విక్రమార్క ను ఎంత దిగజార్చాలని చూసినా అంతకు అంత ఎదుగుతారు. రాష్ట్రంలోనే భట్టి విక్రమార్కకు శాంతి కాముకుడు అనే పేరు ఉంది,భట్టి విక్రమార్క. శాంతియుతంగా గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు పోతున్న మహోన్నతమైన వ్యక్తి భట్టి విక్రమార్క.. రాష్ట్రానికే ఉపముఖ్యమంత్రిగా ఉండి అభివృద్ధికి దిక్సూచిగా ఉన్న భట్టి విక్రమార్కపై ఈ విధంగా మాట్లాడటం సిపిఐ నాయకులకు సరైన పద్ధతి కాదు గతంలో సిపిఎం అధికారంలో ఉన్న సమయంలో మధిర నియోజకవర్గంలో కొన్ని గ్రామాల్లో పెళ్లికి పిల్లలను ఇవ్వాలంటేనే ఆనాడు భయపడే పరిస్థితి ఉంది. నేడు మధిర నియోజకవర్గం అంతా అభివృద్ధి తో ముందుకు పోతుంది.. ఆ రోజుల్లో రాత్రిపూట బస్సు దిగి గ్రామాలకు వెళ్లాలంటే ప్రజల భయపడేవారు కానీ నేటి ప్రజాపాలనలో ఆ పరిస్థితి లేదు ,నియోజకవర్గానికి భట్టి వందల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి విద్యా వైద్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. ఇప్పటికైనా సిపిఎం పార్టీ వాళ్లు ఆలోచించి అభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పట్టణ అధ్యక్షులు మిరియాల రమణగుప్త, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు యన్నం కోటేశ్వరరావు.

## బాలల ముఖాల్లో చిరునవ్వు చూడడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం

:జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, జనవరి 03(అక్షర రేఖా న్యూస్):** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతో పాటు తప్పిపోయిన, ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న పిల్లలను రక్షించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్12 కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అవగాహన పోస్టర్లను జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, బాలలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని, అలాంటి యజమానులపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రమాదకర ప్రాంతాల్లో పనిచేస్తున్న పిల్లలను గుర్తించి రక్షించడం, తప్పిపోయిన పిల్లలను వారి కుటుంబ సభ్యులకు చేర్చడం, అనాథ పిల్లలకు పునరావాసం కల్పించడమే ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.బాలల ముఖాల్లో చిరునవ్వు చూడడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ప్రతి సంవత్సరం జనవరి 1 నుండి జనవరి 31 వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, వివిధ శాఖల సమన్వయంతో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిశ్రమలు, హోటళ్లు, వ్యాపార సముదాయాలు, గోదాములు, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు లేదా సహాయం అవసరమైన పిల్లలు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా 1098 కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, ఏఆర్ డియస్పి రంగా నాయక్, ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, డీసీఆర్బి ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి, ఆర్ఎస్ఐ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పని చేయాలి...

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సమాజానికి మేలు చేసే గౌరవప్రదమైన స్థాయిలో ఉన్నారు...

పిల్లలను అభివృద్ధి దిశగా నడిపించండి

ఘనంగా జరిగిన మహిళ ఉపాధ్యాయురాల దినోత్సవం వేడుకలు



**ఖమ్మం, జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జనవరి -03** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సావిత్రి బాయి పూలే 195వ జయంతి సందర్భంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొని, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కుల, మత, వర్ణ వివక్షత అధికంగా ఉన్న ఆ రోజులలోనే సావిత్రిబాయి పూలే బాలికల చదువు కోసం విశేషమైన కృషి చేశారని అన్నారు. నేటి సమాజంలో ఉపాధ్యాయులు ఇంకా చక్కగా కృషి చేసి పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కలెక్టర్ తెలిపారు. సమాజంలో ఉపాధ్యాయులు గౌరవ ప్రదమైన స్థానంలో ఉన్నారని, పిల్లలను అభివృద్ధి దిశగా నడిపించాలని అన్నారు. పిల్లలలో నైతిక విలువలు పెంపొందిస్తూ చక్కగా ఎదిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. సావిత్రి బాయి పూలే అడుగు జాడల్లో నడుస్తూ అందరూ ఉపాధ్యాయులు పాఠశాలల అభ్యున్నతి కోసం కృషి చేయాలని సూచించారు. అనంతరం మహిళ ఉపాధ్యాయులను శాలువా, మొమెంటో, ప్రశంసా పత్రంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని, జిల్లా విద్యాశాఖ కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, సెక్టోరల్ అధికారుల బృందం రామకృష్ణ, పెసర ప్రభాకర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, రూబీ, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, సన్మాన గ్రహీతలు వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తప్పుల తడకగా మున్సిపల్ ఓటరు ముసాయిదా...

తక్షణమే తప్పులను సరి చేయాలి.

బిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నం.

మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ళ.మల్లికార్జున్ గౌడ్

**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, జనవరి 03(అక్షర రేఖా న్యూస్);** మెదక్ పట్టణంలో 32 వార్డుల ఓటరు లిస్టు డ్రాఫ్ట్ చేసి పొందుపర్చిన జాబితలో తీవ్ర తప్పిదాలు ఉన్నాయని వాటిని సవరించాలని బిఆర్ఎస్ పట్టణ నాయకులు మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్ అన్నారు. శనివారం మెదక్ పట్టణ పార్టీ కన్వీనర్



మాజీ కౌన్సిలర్ ఆంజనేయులు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి మాజీ కౌన్సిలర్లు,నాయకులతో కలిసి మెదక్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని కలసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయం ప్రచురించిన ఓటరు ముసాయిదా జాబితలో పూర్తిగా తప్పులు ఉన్నాయని అన్నారు. ఒక వార్డుకు సంబంధించిన ఓటర్లు మరో వార్డులో రావడం జరిగిందని పేర్కొన్నారు. గతంలో డ్రాఫ్ట్ చేసిన విధంగా చేయడం లేదని అన్నారు. మున్సిపల్ కార్యాలయ సిబ్బంది అధికారులు ఫీల్డ్ లోకి 2020 ఏ విధంగా ఉందో డోర్ టు డోర్ , క్షేత్ర స్థాయిలో సమగ్ర విచారణ జరిపి జాబితాను సిద్ధం చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కో కన్వీనర్లు గడ్డమీది కృష్ణ గౌడ్, లింగారెడ్డి జుబేర్ అహ్మద్, మాజీ కౌన్సిలర్ లు ఆర్కే.శ్రీనివాస్, మాయ. మల్లేశం, న్యాయవాది జీవన్ రావు, నాయకులు ప్రభు రెడ్డి, మోచి. కిషన్ ,ఏనుగుల. రాజు, మెడిశెట్టి. శంకర్, గోపాల్, ఫాజిల్, రుక్మ చారి, మెహన్, లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తు తాకట్టు

-మొదటిపేజీ తరువాయి

ఎవరు అడ్డుకుంటారో నేను చూస్తా. 'తెలంగాణ అభివృద్ధి, రైతుల పట్ల తమ చిత్తశుద్ధిని ఎవరైనా ప్రశ్నిస్తే.. తోలు తీస్తా' అన్న వారి నాలుక కోస్తా. నా పదాలు అన్‌పార్లమెంటరీ అయితే రికార్డుల నుంచి తొలగించండి. కానీ ప్రజల మదిలో శాశ్వతంగా ఉంచడానికి అధికారికంగా ఇక్కడ మాట్లాడుతున్నా. రాజకీయంగా ఎన్ని అభిప్రాయ భేదాలైనా ఉండొచ్చు కానీ తెలంగాణ హక్కుల కోసం అందరం కలిసి పోరాడాలి. ఏకతాటిపై నిలబడాలి. కానీ సభలో ఉండకుండా భారాస, భాజపా పారిపోయాయి. ఈ కుర్చీలో ఉన్నంత కాలం.. తెలంగాణకు నష్టం కలిగించే చిన్న తప్పు కూడా చేయను. ఇది దేవుడి మీద ఆన. తెలంగాణ హక్కులకు భంగం కలగనివ్వను" అని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు. అసెంబ్లీలో కృష్ణానదీ జలాలపై శనివారం నిర్వహించిన స్వల్పకాలిక చర్చలో సుమారు 2 గంటల పాటు సీఎం మాట్లాడారు. "వైఎస్ జగన్‌కు పంచభక్ష పరమాన్నాలు పెట్టి.. కేసీఆర్ భుజం తట్టి ప్రోత్సహిస్తే.. నేను చంద్రబాబుపై ఒత్తిడి తెచ్చి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఆపించా. అదీ నా చిత్తశుద్ధి. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఆపండి.. అని అడిగితే మా మీద గౌరవంతో చంద్రబాబు ఆ పనులు ఆపించారు. ఆ పనులు ఆగాయో.. లేదో తేల్చేందుకు నిజనిర్ధారణ కమిటీని పంపించండి. ఆయన నాయకత్వంలో పనిచేసిన నేను.. ఆ నాయకత్వాన్ని, ఆ పార్టీని వదిలిపెట్టాను. అలాంటిది నేను తెలంగాణకు అన్యాయం చేస్తానా? మొదట నాకు తెలంగాణ. ఆ తర్వాతే పార్టీ. నాలాంటి వాళ్లు తెలంగాణ ప్రజల హక్కులను తాకట్టు పెడతారా? తెలంగాణను సస్యశ్యామలం చేయాలని కంకణంకట్టుకొని బయలుదేరా. కేసీఆర్ శాసనసభకు హాజరై ఏమైనా సూచనలు ఇస్తారని అనుకున్నా. ఈ ప్రభుత్వం ఆ సూచనలు పరిగణనలోకి తీసుకుటుందని చెప్పాం. అందుకే వారి డిమాండ్ మేరకు సమావేశం ఏర్పాటు చేసుకున్నాం.

**ఎవరి తోలుతీయాలో ప్రజలే నిర్ణయించేవారు**

కృష్ణా జలాలపై చర్చ పెట్టాలని ప్రతిపక్షమే కోరింది. కేసీఆర్ పార్టీ కార్యాలయంలో సమావేశం పెట్టి కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని చెప్పారు. బీఏసీలో కృష్ణా జలాలపై చర్చ జరగాలని ప్రతిపక్షమే అడిగింది. కానీ ముఖాముఖి చర్చలో పాల్గొనేందుకు సభకు రాలేదు. 'సభలు పెట్టండి. తోలుతీస్తాం..' అన్నారు. సభలోకి వచ్చి చర్చల్లో పాల్గొంటే ఎవరి తోలు తీయాలో 4 కోట్ల మంది ప్రజలే నిర్ణయించేవారు. కృష్ణాజలాల కేటాయింపుపై 1976లో బచావత్ ట్రైబ్యునల్ ఏర్పాటైంది. ఇప్పుడు 2026 లోకి వచ్చినా ఈ పంచాయితీ తెగలేదు. ఇదో రావణ కాష్టంగా మారింది.

**తప్పుడు లెక్కలు ఇచ్చింది కేసీఆర్ బంధువే..**

అప్పటి నీటిపారుదలశాఖ ఈఎన్‌సీ.. కేసీఆర్‌కు సమీప బంధువు అయిన మురళీధర్‌రావు రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ హక్కులు కాలరాయాలని తప్పుడు లెక్కలతో అప్పటి ప్రణాళికశాఖకు లేఖరాశారు. ఈ అబద్ధాల కాగితంపై కేంద్రం వద్ద 2015 జూన్ 18, 19 తేదీల్లో చర్చ జరిగినపుడు 299 టీఎంసీలు చాలని తెలంగాణ ప్రతినిధిగా ఎస్‌కే జోషి సంతకం పెట్టారు. ఈ సంతకం తెలంగాణకు మరణ శాసనం అయింది. తెలంగాణకు మంజూరైన 24 ప్రాజెక్టుల సామర్థ్యం ప్రకారం 490 టీఎంసీలు ఇవ్వాలని కోరలేదు. 2016లోనూ ఇలాగే సంతకం పెట్టారు. ఈ సమావేశానికి చంద్రబాబు, కేసీఆర్ హాజరయ్యారు. నీటి పంపకాలపై తీర్పు వచ్చే వరకు పాత ఒప్పందం ప్రకారం ముందుకు వెళ్తామని 2020లోనూ చెప్పారు. అది ఏపీకి వందకు రెండు వందల శాతం అనుకూలంగా మారింది. తెలంగాణ ప్రాంతం కోసం ప్రాణాలిచ్చేందుకు సిద్ధమైనట్లు చెప్పుకొనే కేసీఆర్ తెలంగాణకు ప్రాణప్రదమైన నీళ్లను తాకట్టు పెట్టారు.

**రాష్ట్ర భవిష్యత్తు తాకట్టు పెట్టారు**

2016లో జరిగిన ఎపెక్స్ కమిటీ సమావేశంలో సముద్రంలో కలిసే గోదావరి నీటిని ఏవిధంగా వినియోగించుకోవాలన్న విషయమై కేసీఆర్ చర్చ చేయడంతో చంద్రబాబు మదిలో ఆలోచన వెలిగి.. బనకచర్లకు పునాది పడింది. చంద్రబాబు గతంలో పాత యజమాని కావడంతో 2016లో కేసీఆర్ భయపడి ఉండొచ్చు. జగన్ వచ్చిన తరువాత 2020లోనూ కేసీఆర్ గట్టిగా మాట్లాడలేదు. నీటి పంపకాలు తేలేందుకు ఇంకా ఎన్నేళ్లు పడుతుందో తెలియని పరిస్థితుల్లో తీర్పు పేరిట రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టారు. అంతర్జాతీయ జలవిధానం ప్రకారం పరీవాహక ప్రాంతం ప్రకారం నీటి కేటాయింపులు జరగాలి. ఈ లెక్కన తెలంగాణకు 71శాతం.. ఏపీకి 29 శాతం రావాలి. ఉమ్మడి రాష్ట్రానికి చేసిన 811 టీఎంసీల కేటాయిపుల్లో తెలంగాణకు 555 టీఎంసీలు రావాలి. నీటి లభ్యత 1005 టీఎంసీలు తీసుకుంటే 763 టీఎంసీలు రావాలి. ఎపెక్స్ కౌన్సిల్ వద్ద కేసీఆర్ ఈ వాదన వినిపించలేదు. ఇప్పుడేమో తెలంగాణకు రావాల్సిన హక్కులను కేంద్రం, ఎపెక్స్ కౌన్సిల్ వద్ద తాకట్టుపెట్టామని మాపై అబద్ధ ప్రచారం చేస్తున్నారు. నిజాలు బయటపెట్టేలోపే అబద్ధాన్ని ఊరంతా తిప్పాలని పన్నాగం పన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏపీ శ్రీశైలం బ్యాక్‌వాటర్ ద్వారా రోజుకి 4.47 టీఎంసీలు చౌర్యం చేస్తే.. కేసీఆర్ తన హయాంలో ఏపీ రోజుకి 13.17 టీఎంసీలు దోచుకునేలా బహుమానం ఇచ్చారు.

**ప్రతిపాదించింది మాజీ ఎంపీ విఠల్‌రావు..**

రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల కోసం ప్రాజెక్టు కట్టాలని మాజీ ఎంపీ విఠల్‌రావు ప్రతిపాదన చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు పేరు పెట్టాల్సి వస్తే ఆయన పేరు పెట్టాలి. ఈ ప్రాజెక్టు పనులు సకాలంలో పూర్తయితే రూ.85 వేల కోట్లు అవసరం. లేదంటే రూ.లక్ష కోట్లకు చేరుతుంది. 2022 వరకు ప్రాజెక్టు అంచనాలు రూపొందించలేదు. ఏడేళ్ల అంచనాలు లేకుండా ఈ ప్రాజెక్టులో రూ.20 వేల కోట్లు ఖర్చు చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును రాష్ట్ర నిధులతో కట్టుకుంటామని చెప్పారు. మహబూబ్‌నగర్ కరవు ప్రాంతం. ఏఐబీపీ కింద ప్రాజెక్టును చేర్చితే 90శాతం కేంద్ర నిధులు వచ్చేవి. పోలవరానికి ఇచ్చినట్లు రాష్ట్రానికి ఇచ్చే పరిస్థితి తలెత్తేది. లేకుంటే నరేంద్రమోదీ తెలంగాణలో కాలుపెట్టలేని పరిస్థితి ఉండేది. సొంత నిధులతో నిర్మిస్తామని ఆర్ఈసీ నుంచి స్వల్పకాల వ్యవధికి (12ఏళ్లు) 11.50 నుంచి 11.90 శాతం వడ్డీకి నిధులు తెచ్చారు. ఈ వడ్డీరేటుకు జూదం ఆడేవారు కూడా అప్పు తీసుకోరు. మేం అధికారంలోకి వచ్చిన తరువాత తక్కువ వడ్డీకి 36 ఏళ్ల కాలపరిమితికి ఆ రుణాన్ని పునర్వ్యవస్థీకరించాం. మైనర్ ఇరిగేషన్‌లో పొదుపు ద్వారా 45 టీఎంసీలు, పోలవరం నుంచి కృష్ణకు మళ్లించే గోదావరి జలాల్లో ఎగువ రాష్ట్రాలు వినియోగించుకునే 45 టీఎంసీలు కలుపుకొని ఈ ప్రాజెక్టుకు 90 టీఎంసీలకు కేసీఆర్ ప్రభుత్వం అనుమతులు కోరింది. మిషన్ కాకతీయ చెరువుల పునరుద్ధరణతో 150 టీఎంసీలు వాడుతున్నారంటూ ఏపీ ప్రభుత్వం.. సీడబ్ల్యూసీకి వివరాలు అందించింది. దీనివల్ల 90 టీఎంసీలకు అనుమతులు ఎలా వస్తాయి? ఈ విషయంపై మేము అధికారంలోకి వచ్చాక.. కేంద్రంతో సంప్రదింపులు జరిపి.. చెరువులకు సంబంధించి క్లస్టర్ వారీగా వివరాలు అందజేసి, 45 టీఎంసీలకు ముందుగా అనుమతి ఇవ్వాలని కోరాం" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**కేంద్రానికి తీర్మానం.. సభ ఆమోదం**

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సభలో పాలమూరు-రంగారెడ్డిపై ఏకగ్రీవ తీర్మానం ప్రతిపాదించారు. "తెలంగాణలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా తీవ్ర కరవు ప్రాంతం. అత్యంత వెనుకబడిన ప్రాంతం. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని.. నాటి ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేపట్టింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత..ఈ ప్రాజెక్టు అంచనాలు, నిర్మాణ వ్యయాలు విపరీతంగా పెరిగిపోయాయి. వీటిని పరిగణనలోకి తీసుకొని పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ 90 టీఎంసీలతో సాగు, తాగునీటి కోసం సంబంధిత అన్ని అనుమతులను సత్వరమే ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా శాసనసభ తీర్మానించింది. ఇరు రాష్ట్రాల అంతర్రాష్ట్ర జల వివాదాలన్నీ పరిష్కరించే వరకూ ఏపీ ప్రభుత్వం చేపట్టబోతున్న పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు.. పోలవరం-నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టు.. లేదా మరే ఇతర రూపంలోనైనా గోదావరి జలాలను తరలించేందుకు ఎలాంటి అనుమతులు ఇవ్వరాదు" అని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా సభ తీర్మానించింది. ప్రైవేటు యూనివర్సిటీ సవరణ బిల్లును మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రవేశపెట్టారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అసెంబ్లీని సోమవారానికి వాయిదా వేశారు.oooooo


# భారాస... జలద్రోహి

-మొదటిపేజీ తరువాయి

రాబోతోంది. కాళేశ్వరానికి రూ.89,794 కోట్లు ఖర్చు చేసిన భారాస.. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ.27,513 కోట్లే వెచ్చించి అన్యాయం చేసింది. పదేళ్ల భారాస పాలనలో రూ.17.72 లక్షల కోట్ల బడ్జెట్‌లో నీటిపారుదల రంగానికి రూ.1.83 లక్షల కోట్లు కేటాయించినా ఒక్క ఎకరా కొత్త ఆయకట్టుకు నీరివ్వలేకపోయారు. గోదావరి బేసిన్‌లోని ప్రాజెక్టులకు 75.2% వెచ్చించిన భారాస.. కృష్ణా బేసిన్‌కు మాత్రం 24.8% ఖర్చు చేసింది. మేము అధికారం చేపట్టేనాటికి గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.40 వేల కోట్లలో రూ.10 వేల కోట్లు నీటిపారుదల రంగానికి చెందినవే. కృష్ణా బేసిన్, పాలమూరు పథకాలపై అనుమానాలు వ్యక్తం చేసిన కేసీఆర్ సభలో చర్చకు రాకపోవడం దురదృష్టకరం.

**90% పనులు చేసినట్లు భారాస అవాస్తవ ప్రచారం**

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు తీరని అన్యాయం చేసిందే భారాస ప్రభుత్వం. ఈ పథకానికి 2015లో రూ.35,200 కోట్ల నిర్మాణ వ్యయంతో జీవో ఇచ్చి.. ఏడేళ్ల తర్వాత కేంద్ర జల సంఘానికి డీపీఆర్ సమర్పించారు. అప్పటికి ప్రాజెక్టు వ్యయం రూ.55,086 కోట్లుగా చూపారు. ఆలోపు రూ.26,262 కోట్లు ఖర్చు చేశారు. ప్రాజెక్టుకు పర్యావరణ, కేంద్ర జల సంఘం అనుమతులు తీసుకురాలేకపోయారు. భూసేకరణలో భాగంగా 39,017 ఎకరాలను సేకరించకుండా పెండింగ్‌లో పెట్టారు. పదేళ్లలో 30-35% పనులు మాత్రమే చేసి 90% పూర్తి చేశామని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు. ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతి(ఈసీ) కోసం నిర్వహించాల్సిన బహిరంగ విచారణను ఎండలున్నాయని చెప్పి రెండుసార్లు వాయిదా వేసిన ఘనత భారాసకే దక్కుతుంది. తీవ్రజాప్యం కారణంగా ఇప్పుడు ప్రాజెక్టు వ్యయం రూ.80 వేల కోట్లకు పైగా పెరిగింది. మేం ఈసీని సాధిస్తాం. ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం భారాస 11.5% వడ్డీతో రుణం తీసుకొస్తే మేం అధికారంలోకి వచ్చిన తర్వాతే 7% వడ్డీకి రీషెడ్యూల్ చేయించాం. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రూ.7 వేల కోట్లు వ్యయం చేశాం. కాళేశ్వరం ప్రాజెక్టు సామర్థ్యాన్ని 2 నుంచి 3



టీఎంసీలకు పెంచిన భారాస.. పాలమూరును మాత్రం 2 నుంచి 1.5 టీఎంసీలకు తగ్గించింది. 2013లో ఉమ్మడి ప్రభుత్వం జూరాల వద్ద పాలమూరు పథకాన్ని ప్రారంభిస్తే.. భారాస ప్రభుత్వం మాత్రం శ్రీశైలానికి మార్చి తీవ్ర అన్యాయం చేసింది. భారాస పదేళ్లలో రూ.7,469.38 కోట్లు ఖర్చు చేస్తే కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడులాంటి కృష్ణా బేసిన్‌లోని అన్ని ప్రాజెక్టులు పూర్తయి 8.65 లక్షల కొత్త ఆయకట్టు ఏర్పడేది. రాబోయే మూడేళ్లలో ప్రాజెక్టుల పనులన్నీ పూర్తి చేయడంతోపాటు 90 టీఎంసీల నీటితో ఒరిజినల్ షేప్‌లో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేస్తాం. తెలంగాణకు కేటాయించిన నీటిని పూర్తి స్థాయిలో వినియోగించడంలో భారాస విఫలమైంది. జూరాల కాంప్లెక్స్ నుంచి తెలంగాణకు ఏడాదికి 65.04 టీఎంసీల నీటి కేటాయింపులున్నాయి. కానీ భారాస సగటున 41.48 టీఎంసీలను మాత్రమే వినియోగించుకుంది.

హరీశ్‌రావు అబద్ధాల ప్రచారం: కేంద్ర జలమండలి కార్యాలయంలో ఒక విభాగం నుంచి మరో విభాగానికి రాసుకున్న అంతర్గత లేఖను చూపి ఇదే పోలవరం-నల్లమలసాగర్‌కు కేంద్ర జలమండలి ఇచ్చిన అనుమతి అని హరీశ్‌రావు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. భారాస అధికారంలో ఉన్నప్పుడే కేంద్రం రెండుసార్లు ఈ ప్రాజెక్టు డీపీఆర్‌ను వెనక్కి పంపింది. భారాస నేతలు చేసిన చారిత్రక తప్పిదాలను మేం సరిచేస్తున్నాం" అని ఉత్తమ్ వివరించారు. శాసనసభ సమావేశాలు ముగిసిన తర్వాత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి, తాను పర్యటిస్తామని, సదర్‌మాట్ బ్యారేజీ ప్రారంభోత్సవంతో పాటు చనాఖా-కోర్ట ప్రాజెక్టును సందర్శించి సమీక్ష నిర్వహిస్తామని ఉత్తమ్ తెలిపారు. చనాఖా-కోర్ట కోసం రూ.70 కోట్లు విడుదల చేశామన్నారు.

**రాష్ట్ర ఆవిర్భావం తర్వాతే తెలంగాణకు అన్యాయం**

తెలంగాణ ఏర్పడకముందు కృష్ణా జలాల్లో ఏపీకి రోజుకు 4.47 టీఎంసీలు వెళ్లేవి. తెలంగాణ ఆవిర్భావం తర్వాత భారాస పాలనలో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగింది. 2019 జూన్ 28న, 2020 జనవరి 13న కేసీఆర్, జగన్‌మోహన్‌రెడ్డి ప్రగతిభవన్‌లో సమీక్షలు నిర్వహించి ఏపీకి మేలు జరిగేలా చేశారు. భారాస పదేళ్ల పాలనలో ఏపీకి రోజుకు 13.17 టీఎంసీలు వెళ్లే పరిస్థితి నెలకొంది. మేం అధికారంలోకి వచ్చిన తర్వాతే రాయలసీమ ఎత్తిపోతల పథకం పనుల్ని ఆపించాం. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ వద్ద టెలిమెట్రీ వ్యవస్థ ఏర్పాటు కోసం రూ.4.15 కోట్లు కేటాయించాం. కృష్ణా బేసిన్‌లో నీటి వాటాలకు సంబంధించి 811 టీఎంసీల్లో తెలంగాణకు 299 టీఎంసీలు మాత్రం ఇస్తే చాలని నాడు భారాస ప్రభుత్వం లిఖితపూర్వకంగా రాసిచ్చింది. మేం 555 టీఎంసీలు కేటాయించాలని బ్రిజేష్ ట్రైబ్యునల్‌ను అడిగాం. 2024 ఫిబ్రవరిలో, గతేడాది జనవరిలో ట్రైబ్యునల్ ముందు వాదనలు వినిపించాం. ట్రైబ్యునల్ ఎదుట కాంగ్రెస్ సమర్థంగా వాదిస్తోందని గతేడాది నవంబరు 19న ఏపీ ప్రభుత్వానికి జగన్‌మోహన్‌రెడ్డి లేఖ రాశారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

-మొదటిపేజీ తరువాయి

సమావేశాలు ముగిసిన తర్వాత ఇళ్ల సమస్యపై ఉమ్మడి జిల్లాల పరిధిలో ప్రజాప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేస్తాం. గ్రామీణ ప్రాంతాల్లో స్థలాలను గుర్తిస్తే వాటిని నిరుపేదలకు మంజూరు చేస్తాం. కొన్ని ప్రాంతాల్లో 400-600 చదరపు అడుగుల విస్తీర్ణ పరిమితికి మించి ఇళ్లు నిర్మించుకున్నవారికి మినహాయింపు ఇస్తాం. గిరిజన ప్రాంతాల్లో అటవీశాఖతో సమస్యలు రాకుండా స్థలాల మంజూరు, ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. సింగరేణి ప్రాంతంలో ఇళ్ల పట్టాల పెండింగ్ సమస్యపై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం" అని పొంగులేటి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ... తన నియోజవర్గంలోనూ 90% ఇళ్లే పూర్తయ్యాయని, ఇళ్ల సమస్యపై శాసనసభ సమావేశాల అనంతరం సభ్యులతో సమావేశం నిర్వహించాలని మంత్రికి సూచించారు. అంతకుముందు సభ్యులు దానం నాగేందర్, మకాన్‌సింగ్ రాజ్‌ఠాకుర్, రాకేశ్‌రెడ్డి, పాయల్ శంకర్, పాల్వాయి హరీశ్ తదితరులు ఇందిరమ్మ ఇళ్ల సమస్యలను ప్రస్తావించారు. బిల్లులను త్వరగా చెల్లించాలని, అదనంగా ఇళ్లు మంజూరు చేయాలని, అటవీ, పట్టణ ప్రాంతాల్లో నిబంధనలను సడలించాలని, ఇప్పటికే నిర్మించిన రెండు పడకగదుల ఇళ్లను లబ్ధిదారులకు అందజేయాలని కోరారు.

**ఆ స్లాట్ బుకింగ్‌లపై రిఫండ్**

ధరణి పోర్టల్ రద్దుతో నిలిచిన స్లాట్ బుకింగ్‌లకు రూ.12,97,95,407 మొత్తాన్ని రిఫండ్ చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇంకా రూ.87,60,34,327 చెల్లించాల్సి ఉందని... సంబంధిత జిల్లాల స్టాంపులు, రిజిస్ట్రేషన్ల అధికారులకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు.

## సమయం లేదు మిత్రమా..

హైదరాబాద్

'సమయం మించిపోతోంది మిత్రమా..గడువులోగా వచ్చి లొంగిపోండి. ప్రభుత్వాలు, పోలీసుల తరఫున ఏ సహకారం అందాలో అది పూర్తిగా అందిస్తాం..'అని మావోయిస్టులకు డీజీపీ బి.శివధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మావోయిస్టు పార్టీ పీపుల్స్ గెరిల్లా లిబరేషన్ ఆర్మీ (పీజీఎల్‌ఏ) పతనం అంచుకు చేరిందని, ప్రస్తుతం కేవలం 66 మంది మాత్రమే మిగిలారని తెలిపారు. ఇప్పటివరకు పట్టుబడిన మావోయిస్టుల నుంచి అత్యంత కీలక సమాచారం తెలిసిందని, వారు మావోయిస్టుల్లో తెలంగాణ ప్రాంతానికి చెందిన 52 మంది అండర్ గ్రౌండ్‌లో ఉన్నట్టు రికార్డులు ఉన్నా..వాస్తవానికి 17 మంది మాత్రమే ఉన్నట్టు తెలిసిందని చెప్పారు. మడావి హిడ్మా అనుచరుడు పీజీఎల్‌ఏ బెటాలియన్ కమాండర్ బడ్సె సుక్క అలియాస్ దేవా (బర్సె దేవా), దర్శన్, మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్, ఆయన భార్య అడ్లూరి ఈశ్వరి అలియాస్ రంకో సహా మొత్తం 20 మంది మావోయిస్టులు శనివారం డీజీపీ సమక్షంలో లొంగిపోయారు. రెండు అత్యాధునిక లైట్ మెషీన్ గన్ (ఎల్‌ఎంజీ)లు సహా మొత్తం 48 ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. రూ.20.3 లక్షల నగదు కూడా అప్పగించారు. ఈ సందర్భంగా డీజీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఇంటెలిజెన్స్ అదనపు డీజీ విజయ్‌కుమార్, శాంతిభద్రతల అదనపు డీజీ మహేశ్ భగవత్, ఆపరేషన్స్ అదనపు డీజీ అనిల్‌కుమార్, ఎస్ఐబీ చీఫ్, ఐజీ సుమతితో కలిసి శివధర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం సహా మరే ఇతర రాష్ట్రాల పోలీస్ చరిత్రలోనూ ఒకే లొంగుబాటులో ఇంత పెద్ద ఎత్తున ఆయుధాలు మావోయిస్టులు విడిచిపెట్టడం ఇదే మొదటిసారి (రికార్డు) అని తెలిపారు.

**మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ**

'అంతర్గత కలహాలు, ఆరోగ్య సమస్యలు, ప్రస్తుతం అడవుల్లో ఉండలేని పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న పునరావాస ప్యాకేజీలకు మావోయిస్టులు ఆకర్షితులవుతున్నారు. ఇప్పటికే 576 మంది మావోయిస్టులు లొంగిపోయారు. మిగిలి ఉన్న అగ్రనేతలు సహా అందరూ వీలైనంత త్వరలో జనజీవన స్రవంతిలోకి కలుస్తారని ఆశిస్తున్నాం. గెరిల్లా ఆపరేషన్లను ముందుండి నడిపిన దేవా లొంగుబాటుతో మావోయిస్టు పార్టీకి కోలుకోలేని ఎదురుదెబ్బ తగిలింది. పెద్దపల్లి జిల్లా కిష్టంపేటకు చెందిన కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేశ్ లొంగుబాటుతో ఆ పార్టీ రాష్ట్ర కమిటీపై పెద్ద దెబ్బ పడినట్లయింది. రాజిరెడ్డి 1997లో ఉద్యమంలో చేరాడు. ప్రస్తుతం లొంగిపోయిన 20 మందికి మొత్తంగా రూ.1.81 కోట్ల రివార్డు అందిస్తాం. తక్షణ సాయం కింద ఒక్కొక్కరికీ రూ.25 వేల చొప్పున డీడీలు ఇస్తున్నాం..'అని డీజీపీ తెలిపారు. రాజిరెడ్డి మాట్లాడుతూ.. మారిన పరిస్థితులు, సాంకేతికత కారణంగా సాయుధ పోరాటం చేయడం కష్టమైందని చెప్పారు. అయితే తాను అనారోగ్య కారణాలతోనే లొంగిపోతున్నట్టు తెలిపారు. మిగిలిన వారు సైతం లొంగిపోవాలని సూచించారు. కాగా 2 ఎల్‌ఎంజీలతో పాటు అమెరికాలో తయారైన కోల్ట్ రైఫిల్, ఇజ్రాయెల్ దేశంలో తయారైన టవర్ రైఫిల్, 8 ఏకే 47లు, 10 ఇన్సాస్‌లు, 8 ఎస్ఎల్ఆర్ (సెల్ఫ్ లోడింగ్ రైఫిల్)లు, 4 బీజీఎల్ (బ్యారెల్ గ్రనేడ్ లాంచర్)లు, 11 సింగిల్ షాట్‌లు, రెండు గ్రనేడ్లు, ఒక ఎయిర్ గన్, 93 మ్యాగ్జిన్‌లు, 2,206 తూటాలు మావోయిస్టులు అప్పగించారు.

## పీపీటీకి అనుమతిస్తే సభకు వెళతాం

హైదరాబాద్



అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వడం నిబంధనలకు విరుద్ధమని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అందుకు విరుద్ధంగా వ్యవహరించిందని, ఇది ఆ పార్టీ ద్వంద్వనీతికి అద్దం పడుతోందని భారాస ఆక్షేపించింది. శాసనసభలో స్పీకర్ పక్షపాత వైఖరిని అవలంబిస్తున్నారని, ఈ విషయాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని భారాసకు చెందిన మాజీ మంత్రులు ప్రశాంత్‌రెడ్డి, గంగుల కమలాకర్ విమర్శించారు. శనివారమిక్కడ తెలంగాణ భవన్‌లో వారు విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నోత్తరాల సమయంలో రెండు గంటల పాటు ప్రసంగించారని, ఇది శాసనసభ నిబంధనలకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. సీఎంను విమర్శిస్తే మైక్ ఇవ్వనని స్పీకర్ స్వయంగా చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. భారాస సభ్యులకు మాట్లాడేందుకు కనీస అవకాశం ఇవ్వకపోవడంతోనే పార్టీ ఈ అసెంబ్లీ సమావేశాల్ని బహిష్కరించిందని..ఈ విషయాన్ని తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలని వారు కోరారు. 'కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులపై 2016లో అప్పటి సీఎం కేసీఆర్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వడం నిబంధనలకు విరుద్ధమంటూ.. నాడు విపక్షంలోని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, భట్టి విక్రమార్క స్పీకర్‌కు లేఖ రాశారు. అప్పుడు తెదేపాలో ఉన్న రేవంత్‌రెడ్డి కూడా పీపీటీని వ్యతిరేకించారు. భారాసకూ పీపీటీకి అవకాశం ఇవ్వాలని స్పీకర్‌కు లేఖ రాశాం. అవకాశం ఇస్తే సభకు వెళతాం' అని ప్రశాంత్‌రెడ్డి, గంగుల స్పష్టం చేశారు. సభలో ఉమ్మడి రాష్ట్రంలో కంటే ఎక్కువ అవమానాల్ని ఎదుర్కొంటున్నామని వాపోయారు. సమావేశంలో భారాస నేతలు కేపీ వివేకానంద, చింతా ప్రభాకర్, మాధవరం కృష్ణారావు, కె.సంజయ్, కాలేరు వెంకటేశ్, మాణిక్‌రావు, విజయుడు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారం వైపే మా అడుగులు









**ఉద్యోగుల సంక్షేమమే మా ఆశ, శ్వాస**
**లక్షలాది ఉద్యోగ బలగమే మా ఆలోచనలు, కార్యాచరణకు శక్తి**
**ఎనిమిది నెలల కాలంలో రూ. 13 వేల కోట్లు తెచ్చుకున్నాం**
**ఇదే స్ఫూర్తితో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల శ్రేయస్సుకు కృషిచేస్తాం**
**ఏపీ ఎన్‌జీజీవో జిల్లా కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక**
**జిల్లా నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన ఉద్యోగులు**
**ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్**

విజయవాడ, మహానగర్

ఉద్యోగుల సంక్షేమమే మా ఆశ, శ్వాస అని, లక్షలాది ఉద్యోగుల బలగమే తమ ఆలోచనలకు, కార్యాచరణకు శక్తిగా నిలుస్తోందని ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ అన్నారు. ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ ఎన్‌టీఆర్ జిల్లా శాఖ నూతన కార్యవర్గ ఎన్నికలు శనివారం నగరంలోని గాంధీనగర్ ఏపీ ఎన్‌జీవో హోంలో జరిగాయి. ఈ సందర్భంగా ఓల్డ్ బస్టాండ్ నుంచి ఎన్‌జీవో హోంవరకు జరిగిన ర్యాలీకి జిల్లా నలుమూలల నుంచి భారీగా ఉద్యోగులు తరలివచ్చారు. ర్యాలీలో పాల్గొన్న ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ 75 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఏపీ ఎన్‌జీజీవో ఎన్నో చారిత్రక ఘట్టాలకు సాక్ష్యంగా నిలిచిందన్నారు. నేడు ఉద్యోగులు పొందుతున్న సౌకర్యాల్లో సింహభాగానికి సంఘ అవిరళ కృషి మాత్రమే కారణమన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో ఎన్‌జీజీవో ఎప్పుడూ ముందడుగే వేస్తుందని.. వెనకకు చూసే ప్రసక్తే లేదని.. గత ఎనిమిది నెలల కాలంలోనే ప్రభుత్వంతో చర్చల ద్వారా రూ. 13 వేల కోట్ల మేర ప్రయోజనాలు సాధించగలిగామని తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్ల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. చైల్డ్ కేర్ లీవ్ సాధనతో పాటు డీఏ విడుదల, వైద్య సేవలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు, ఆర్‌టీసీ ఉద్యోగులకు పదోన్నతులకు సంబంధించిన సమస్యల పరిష్కారం వంటివి సాధించామన్నారు. ఇదే స్ఫూర్తితో మరో అడుగు ముందుకేసి ప్రధాన డిమాండ్లు సాధనకు కృషిచేస్తామన్నారు. 12వ పీఆర్‌సీ ఏర్పాటు, డీఏ బకాయిల విడుదల, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, సంక్షేమ పథకాల అమలు, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్, ప్రమోషనల్ ఛానల్, పెన్షనర్లకు అడిషనల్ క్వాంటం పునరుద్ధరణ వంటి సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టామని, త్వరలో ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన వస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీవీ రమణ మాట్లాడుతూ ఉమ్మడి ఏపీ నుంచి కూడా అసోసియేషన్‌లో ఎన్‌టీఆర్ జిల్లా కార్యవర్గం ప్రత్యేక ప్రాధాన్యతను కలిగి ఉందని.. అలాంటి ఘన చరిత్ర కలిగిన జిల్లా శాఖలో సేవలందించిన ఎంతోమంది అగ్రనాయకులుగా ఎదిగారని.. ఇందుకు కారణం వారు ఉద్యోగులకు అందించిన సేవల్లో అంకితభావం చూపడమేనన్నారు. 200కు పైగా తాలూకా ఎన్నికలు పూర్తయి.. ఇప్పుడు జిల్లా శాఖలకు ఎన్నికలు జరుగుతున్నాయని, వచ్చే నెలలో రాష్ట్ర శాఖకు నోటిఫికేషన్ విడుదలవుతుందని.. ప్రజాస్వామ్య వాతావరణంలో కార్యవర్గాలకు ఎన్నికలు జరుగుతున్నాయని విద్యాసాగర్ తెలిపారు. సంఘ ఐక్యతే తమ విజయానికి మూలమని, ఉద్యోగుల హక్కుల సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. జిల్లా కొత్త కార్యవర్గం.. ఉద్యోగుల ఆశలు, ఆశయాల సాధనకు కృషిచేసి, సంఘానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, జిల్లా శాఖ ఔన్నత్యాన్ని పెంచాలని చెబుతూ విద్యాసాగర్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.


**జిల్లా శాఖ నూతన కార్యవర్గం**

ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ ఎన్‌టీఆర్ జిల్లా శాఖకు జరిగిన ఎన్నికల్లో17 పోస్టులకు గాను ఒక్కో పోస్టుకు ఒక్కో నామినేషన్ దాఖలు కావడం జరిగిందని... అధ్యక్షునిగా బి.సత్యనారాయణరెడ్డి (కోఆపరేటివ్), సహాధ్యక్షుడిగా వీవీ ప్రసాద్ (ఐ అండ్ పీఆర్), కార్యదర్శిగా పి.రమేష్ (జలవనరులు), కోశాధికారిగా బి.సతీష్ కుమార్ (ఆర్ అండ్ బీ), కార్యనిర్వాహక కార్యదర్శిగా బీవీ రమణ (వైద్య ఆరోగ్యం), ఉపాధ్యక్షులుగా వి.నాగార్జున (ఐటీఐ), ఎం.గోపాలకృష్ణ (పశుసంవర్థక), జి.రామకృష్ణ (పశుసంవర్థక), ఆర్.శ్రీనివాసరావు (రెవెన్యూ), షేక్ జానీపాషా (జీఎస్‌డబ్ల్యూఎస్), మహిళా సహాధ్యక్షురాలిగా కె.శివలీల (వైద్య ఆరోగ్యం), సంయుక్త కార్యదర్శులుగా ఎం.రాజుబాబు (రవాణా), సీహెచ్ దిలీప్ కుమార్ (కమర్షియల్ ట్యాక్స్), డి.విశ్వనాథ్ (రిజిస్ట్రేషన్), సీహెచ్ మధుసూధనరావు (పాలిటెక్నికల్), ఎం.శ్రీనివాసరావు (పంచాయతీరాజ్), మహిళా సంయుక్త కార్యదర్శిగా సీహెచ్ శ్రీదేవి (ట్రెజరీ)లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కె.జగదీశ్వరరావు ప్రకటించి.. నూతన కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు. సహాయ ఎన్నికల అధికారిగా బి.జానకి, పర్యవేక్షకులుగా వి.సుబ్బారెడ్డి వ్యవహరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఏపీ ఎన్‌జీవో మాజీ నాయకులు, జేఏసీ నాయకులు, నగర కార్యవర్గ సభ్యులు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# అవసరంలో ఉన్నవారికి న్యాయం అందాలి

పట్నా

న్యాయ వ్యవస్థలో సహానుభూతి అత్యంత కీలకమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చెప్పారు. న్యాయం కోరి వచ్చినవారి పట్ల దయతో మెలగాలని అన్నారు. సమాజం మెరుగుపడాలంటే అవసరంలో ఉన్నవారికి కచ్చితంగా న్యాయం అందాలని స్పష్టంచేశారు. అవసరార్థుల పట్ల న్యాయ వ్యవస్థ మొగ్గుచూపాలని సూచించారు. శనివారం బిహార్ రాజధాని పట్నాలోని చాణక్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో జస్టిస్ సూర్యకాంత్ ప్రసంగించారు. యువ న్యాయవాదులు కెరీర్‌ను నిర్మించుకొనే క్రమంలో సున్నితత్వాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ కోల్పోవద్దని పేర్కొ న్నారు. పూర్తిగా పనికి బానిసగా మారితేనే వృత్తిలో విజయం సాధిస్తామని చాలామంది యువ లాయర్లు నమ్ముతుంటారని తెలిపారు. చేసే పనే జీవితంగా మారిపోతే ఇతరుల సహానుభూతిని కోల్పోయే ప్రమాదం ఉంటుందన్నారు. న్యాయం కోసం వచ్చిన కక్షిదారులకు దయతో సేవ చేయడమే పరిమావధి కావాలని న్యాయ వాదులకు కావాలని జస్టిస్ సూర్యకాంత్ పిలుపునిచ్చారు.



**న్యాయం చేకూర్చడం పవిత్రమైన బాధ్యత**

"న్యాయం అనేది న్యాయాన్ని పొందగలిగే ఆర్థిక స్థోమత ఉన్నవారికి మాత్రమే కాకుండా.. న్యాయం తప్పనిసరిగా అవసరమైన వారికి కూడా సులువుగా అందాలి. కక్షిదారులకు న్యాయం చేకూర్చడానికి న్యాయవాదులు తమ శక్తియుక్తులు, నైపుణ్యాలు ఉపయోగించాలి. అదొక పవిత్రమైన బాధ్యత. ఇక్కడ నేర్చుకున్న న్యాయశాస్త్రాన్ని ప్రజలు మేలు చేసేలా మార్చుకోవడానికి సిద్ధంగా ఉండాలి. సమాజంలో పేద, అణగారిన వర్గాలకు కొన్ని సందర్భాల్లో న్యాయం దక్కడం లేదు. అలాంటివారి కోసం న్యాయ వ్యవస్థ పనిచేయాలి. ఎవరికి న్యాయం అవసరమో వారికి న్యాయం అందించడం కర్తవ్యం కావాలి. లిటిగేషన్, ప్రజాసేవ, విద్యా రంగం, జ్యుడీషియల్ సర్వీసు.. ఇలా ఏ మార్గంలో నడిచినా సరే న్యాయ వ్యవస్థ పరిరక్షణకు కృషి చేయాలి. ప్రజల్లో విశ్వాసం పెంచేలా చిత్తశుద్ధితో పని చేయాలి. గొంతు విప్పలేని అసహా యకులకు గొంతుకగా మారడానికి నైపు ణ్యాలు ఉపయోగిస్తే వారి గౌరవాన్ని కూడా పెంచినట్లు అవుతుంది. చదుకున్న చదు వుకు సార్థకత లభిస్తుంది" అని జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. పట్నా హైకోర్టు ప్రాంగణంలో ఏడు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు జస్టిస్‌సూర్యకాంత్ పునాది రాయి వేశారు. ఇందులో ఆడిటోరియం, ఐటీ బిల్డింగ్, పరిపాలన భవనం, బహుళ అంతస్తుల కారు పార్కింగ్, ఆసుపత్రి వంటివి ఉన్నాయి.

**సైబర్ నేరగాళ్ల ఆట కట్టించాలి**

దేశంలో సైబర్‌నేరాలు నానాటికీ విపరీతంగా పెరిగిపోతున్నాయని జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తంచేశారు. సామాన్య ప్రజలు.. ముఖ్యంగా వృద్ధులు కోట్ల రూపాయలు పోగొట్టుకుంటున్నారని చెప్పారు. ప్రజలను దోచుకుంటున్న సైబర్ నేరగాళ్ల ఆట కట్టించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జస్టిస్ సూర్యకాంత్ శనివారం పట్నా శివారులోని పొతాహీలో బిహార్ జ్యుడీషియల్ అకాడమీ నూతన క్యాంపస్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... డిజిటల్ అరెస్టు గురించి గతంలో ఎప్పుడూ వినలేదని, ప్రస్తుతం అలాంటి చూడాల్సి వస్తోందని అన్నారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా సైబర్ నేరగాళ్లు ప్రజలను బెదిరించి, సొమ్ము లూటీ చేస్తున్నారని వెల్లడించారు. ప్రస్తుతం న్యాయ వ్యవస్థ ఎదుట ఉన్న అతిపెద్ద సవాలు ఇదేనని పేర్కొన్నారు. సైబర్ నేరాల కారణంగా మన దేశంలో జనం వేలాది కోట్ల రూపాయలు కోల్పోవడం తనకు షాక్‌కు గురి చేసిందని చెప్పారు. వృద్ధులకు సరైన అవగాహన లేకపోవడంతో ఎక్కువగా నష్టపోతున్నారని గుర్తుచేశారు. ఆధునిక కాలంలో కొత్త కొత్త సవాళ్లను ధీటుగా ఎదుర్కోవడానికి, సైబర్ నేరాల నుంచి ప్రజలకు రక్షణ కల్పించడానికి న్యాయమూర్తులు, న్యాయవాదులు నైపుణ్యాలు పెంచుకోవాలని, అందుకోసం శిక్షణ పొందాలని జస్టిస్ సూర్యకాంత్ సూచించారు. న్యాయ వ్యవస్థ పట్ల ప్రజల ఆకాంక్షలు పెరుగుతున్నాయని, అందుకు తగ్గట్టుగా పనిచేయాలని పేర్కొన్నారు.

## దేశాధ్యక్షుడు మదురో, ఆయన భార్య ఎక్కడున్నారో తెలియడంలేదు

వెనెజులాలో తీవ్ర ఉద్రిక్తత, అనిశ్చితి నెలకొన్నాయి. దేశంలోని పలు ప్రాంతాలపై అమెరికా సైన్యం శనివారం తెల్లవారుజామున దాడులు జరిపిన అనంతరం, అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోర్స్ ఆచూకీ తెలియడం లేదని ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ సంచలన ప్రకటన చేశారు. మదురో దంపతులు బతికే ఉన్నారో లేదో చెప్పాలని, వారిని తమకు చూపించాలని ఆమె అమెరికా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెనెజులానా డి టెలివిజన్‌కు ఇచ్చిన టెలిఫోన్ ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేసినట్లు స్థానిక పత్రిక 'ఎల్ నేషనల్' వెల్లడించింది. దేశాన్ని రక్షించుకోవడానికి ప్రజలు, సైన్యం కలిసికట్టుగా ముందుకు రావాలని రోడ్రిగ్జ్ పిలుపునిచ్చారు. మరోవైపు, ఈ దాడిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. వెనెజులా అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్యను అమెరికా బలగాలు విజయవంతంగా పట్టుకున్నాయని, వారిని దేశం నుంచి తరలించామని తెలిపారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ ఈ విషయాన్ని ప్రకటించారు. అమెరికా చట్ట అమలు సంస్థల సహకారంతో ఈ ఆపరేషన్ నిర్వహించామని, మరిన్ని వివరాలను మార్-ఎ-లాగోలో స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11 గంటలకు జరిగే మీడియా సమావేశంలో వెల్లడిస్తానని చెప్పారు. శనివారం తెల్లవారుజామున వెనెజులా రాజధాని కారకాస్‌తో పాటు మిరాండా, అరాగ్వా, లా గైరా ప్రాంతాల్లో భారీ పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. చినూక్ హెలికాప్టర్లు, ఇతర ప్రత్యేక దళాలతో అమెరికా సైన్యం ఈ ఆపరేషన్ చేపట్టినట్లు ఫాక్స్ న్యూస్ వర్గాలను ఉటంకిస్తూ 'ఎల్ నేషనల్' పేర్కొంది. అమెరికా సైన్యానికి చెందిన అత్యంత కీలకమైన 'డెల్టా ఫోర్స్' యూనిట్ ఈ దాడిలో పాల్గొని మదురోను బంధించినట్లు అమెరికన్ మీడియా కథనాలు ప్రసారం చేసింది.

## బుద్ధుడు అందరివాడు

దిల్లీ

బుద్ధ భగవానుడి వివేకం, ఆయన చూపిన మార్గం యావత్ ప్రపంచానికి చెందుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 1898లో భారత్, నేపాల్ సరిహద్దులోని పిపరహ్వా వద్ద బయటపడిన బుద్ధ అవశేషాల అంతర్జాతీయ ప్రదర్శనను శనివారం ఆయన ప్రారంభించారు. "ద లైట్ అండ్ ద లోటస్: ద రెలిక్స్ ఆఫ్ ద అవేకన్డ్ వన్" అనే శీర్షికతో దక్షిణ దిల్లీలోని కిలా రాయ్ పిథౌరాలో ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు ప్రజలందరి సమైక్యతా సాధకుడన్నారు. "భారత దేశానికి సంబంధించినంత వరకూ బుద్ధ భగవానుడి అవశేషాలు కేవలం కళాఖండాలు మాత్రమే కావు.. అవి మన ఘనమైన వారసత్వ సంపద, నాగరికతలో భాగం" అని ప్రధాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బౌద్ధ పండితులు, వివిధ దేశాల దౌత్యవేత్తలు, ప్రముఖులు పాల్గొన్నారు. దాదాపు 125 ఏళ్ల అనంతరం ఈ పవిత్ర అవశేషాలు భారత్‌కు తిరిగి వచ్చాయని ప్రధానమంత్రి అన్నారు. ఈ అవశేషాలు బౌద్ధ జనాభా అధికంగా ఉన్న వియత్నాం, థాయ్‌లాండ్ తదితర దేశాల్లో ప్రదర్శితమయ్యాయని తెలిపారు. భారతదేశం కేవలం బౌద్ధ అవశేషాల సంరక్షకురాలే కాదు, బౌద్ధ సంస్కృతిని సజీవంగా ముందుకు తీసుకువెళ్లే బాధ్యతనూ నిర్వర్తిస్తోందని చెప్పారు. బుద్ధుడు తన ప్రవచనాలను వినిపించడం కోసం ఉపయోగించిన పాలీ భాషకు తమ ప్రభుత్వం శాస్త్రీయ భాషగా ప్రత్యేకస్థాయి కల్పించిందన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురు కాల్పులు

దుమ్ముగూడెం

ఛత్తీస్‌గఢ రాష్ట్రంలోని సుక్మా , బీజాపూర్ జిల్లాల్లో శనివారం జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 14 మంది మావోయిస్టులు మృతి చెందారు. సుక్మా జిల్లా కుంట కిష్టారం అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మంది చనిపోగా, బీజాపూర్ జిల్లాలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. దక్షిణ బస్తర్ ప్రాంతంలో మావోయిస్టుల సంచారం ఉందనే పక్కా సమాచారంతో పాలోడి పూటుక్ పల్లి అటవీ ప్రాంతంలో సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ పర్యవేక్షణలో డీఆర్‌జీ బలగాలు గాలిస్తుండగా శనివారం తెల్లవారుజామున 5.30 గంటల ప్రాంతంలో పావలూర్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఎదురుపడ్డారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య ఉదయం 8 గంటల వరకు భీకరంగా ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. అనంతరం ఆ ప్రదేశం నుంచి 12 మంది మావోయిస్టుల మృతదేహాలను, ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరోవైపు బీజాపూర్ జిల్లా బాసగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గగన్‌పల్లి మూర్కపూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మరణించారు. సుక్మా జిల్లా ఎన్‌కౌంటర్‌లో కుంట ఏరియా కార్యదర్శి సచిన్ మంగ్డూతో పాటు కమిటీ సభ్యులు మృతి చెందారని సమాచారం. గతంలో కుంట ఏఎస్పీ ఆకాశ్‌రావు గిరిపుంజేను హత్య చేసిన మావోయిస్టు కమాండర్లు కూడా ఈ ఎన్‌కౌంటర్‌లో హతమైనట్లు తెలిసింది. ఇక బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో పామేడు ఏసీఎం మడకం హుంగా, ఏరియా కమిటీ సభ్యురాలు మడకం ముచ్చుకి మృతి చెందారు.

## ఉపాధి పథకం..చట్టబద్ధ హామీ



న్యూఢిల్లీ

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ) చట్టం దానధర్మ పథకం కాదు, రాజ్యాంగ పరమైన చట్టబద్ధ హామీ అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. ఈ చట్టం ద్వారా కోట్లాది పేదలకు స్వగ్రామాల్లోనే ఉపాధి లభించిందని, ఆకలి, బల వంతపు వలసలు తగ్గాయని, గ్రామీణ కూలీల వేతనాలు పెరిగాయని తెలిపారు. మహిళల ఆర్థిక గౌరవాన్ని ఈ పథకం బలోపేతం చేసిందన్నారు. అలాంటి ఉపాధి హా మీ పథకాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతు న్నాయని, ప్రతిపాదిత జీ రామ్ జీ చట్టం ద్వారా కో ట్లాది గ్రామీణ కార్మికుల హక్కులను హరించి వేసే కుట్ర జరుగుతోందని విమర్శించారు. ఇందుకు నిరసనగా దేశవ్యాప్తంగా 'ఉపాధి హామీ చట్టం బచావో సంగ్రామ్'ను కాంగ్రెస్ ప్రారంభించిన ట్లు ప్రకటించారు. ఈ మేరకు శనివారం 'ఎక్స్' లో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రం ముందు మూడు డిమాండ్లను ఉంచారు. జీ రామ్‌జీ చట్టాన్ని వెంటనే ఉపసంహరించాలని, ఉపాధి చట్టాన్ని హక్కుల ఆధారిత చట్టంగా తిరిగి అమలు చేయాలని, పని హక్కు, పంచాయతీల అధికారాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కొత్త చట్టం చట్టం ద్వారా పని హక్కును రద్దు చేసే ప్రయత్నం జరుగుతోందని అన్నరు. ఇకపై ఉపాధి హామీ ఉండదని, ఎంపిక చేసిన పంచాయతీల్లో మాత్రమే అనుమతి ఆధారంగా పని కల్పిస్తారని పేర్కొన్నారు. బడ్జెట్‌కు పరిమితి విధించడం వల్ల సంక్షోభ సమయంలోనూ పనులు నిలిచిపోయే ప్రమాదముందని తెలిపారు. నిధులు, పనులపై నిర్ణయాలు ఢిల్లీ నుంచే తీసుకోవడం ద్వారా గ్రామ సభలు, పంచాయతీలను నిస్సత్తువగా మార్చే యత్నమని ఆయన విమర్శించారు. 60 రోజుల పని బ్లాక్‌అవుట్ నిబంధన అత్యవసర సమయంలో ఉపాధి నిరాకరణకు చట్టబద్ధత ఇస్తుందన్నారు. వేతనాలు అనిశ్చితంగా మారడం, 40 శాతం నిధుల భారం మోపడం వల్ల పేద రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని హెచ్చరించారు. బయోమెట్రిక్, యాప్ ఆధారిత టెక్నాలజీ వల్ల నిజమైన కూలీలు ఉపాధి నుంచి వెలివేతకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ ఆస్తుల సృష్టి స్థానంలో కాంట్రాక్టర్ తరహా పనులు పెరుగుతాయని ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా పంచాయతీ స్థాయి నుంచి పార్లమెంట్ వరకూ శాంతియుతంగా, దృఢంగా పోరాటం చేస్తామని ఆయన ప్రకటించారు.

## వంద కోట్ల స్కామ్.. మమత ప్రభుత్వంపై బీజేపీ ఆరోపణ

పశ్చిమ బెంగాల్ లో అధికార టీఎంసీపై బీజేపీ తీవ్ర విమర్శలు చేసింది. మమతా బెనర్జీ ప్రభుత్వం రూ.100 కోట్ల స్కాంకు పాల్పడిందని ఆరోపించింది. పశ్చిమ బెంగాల్ లోని మాల్దా జిల్లాలో వరద బాధితులకు అందించాల్సిన సాయంలో మమత ఆధ్వర్యంలోని టీఎంసీ ప్రభుత్వం రూ.100 కోట్ల అవినీతికి పాల్పడినట్లు సోషల్ మీడియా వేదికగా బీజేపీ ఆరోపించింది. ఈ మేరకు ఎక్స్ లో స్కాంకు సంబంధించి పలు వివరాల్ని బీజేపీ వెల్లడించింది. కోల్ కతా హైకోర్టుకు కాగ్ సమర్పించిన 700 పేజీల నివేదిక ఆధారంగా బీజేపీ ఈ ఆరోపణలు చేసింది. వరద బాధితులు ఇబ్బందులు పడుతుంటే, అధికార పార్టీ నాయకులు వారికి అందించాల్సిన సాయాన్ని దోచుకున్నారని విమర్శించింది. బీజేపీ చెబుతున్న కాగ్ నివేదిక ప్రకారం.. 6,965 మంది బాధితులు అనేకసార్లు వరద సాయం పేరిట నగదు పొందారు. కొందరి బ్యాంకు అకౌంట్లలోకి రెండు నుంచి 42 సార్లు వరద సాయం డబ్బులు క్రెడిట్ అయ్యాయి.


# రాష్ట్రస్థాయి పురస్కారాలకు కామారెడ్డి పోలీస్ అధికారులు ఎంపిక


**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి హోబిల్ రెడ్డి జనవరి 03** రాష్ట్రస్థాయి పురస్కారాలకు కామారెడ్డి పోలీస్ అధికారులు ఎంపిక రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖలో అత్యుత్తమ సేవలందించిన అధికారులకు ఉత్తమ సేవా పతకాలు, సేవా పతకాలు ప్రకటించింది. ఈ జాబితాలో కామారెడ్డి జిల్లాకు చెందిన ఏడుగురు పోలీసు అధికారులు ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఏడాది సందర్భంగా పోలీస్ శాఖలో అత్యుత్తమ సేవలందించిన అధికారులకు ఉత్తమ సేవా పతకాలు ,సేవా పతకాలు ప్రకటించింది. ఈ జాబితాలో కామారెడ్డి జిల్లా చెందిన ఏడుగురు పోలీసు అధికారులు కూడా ఉన్నారు. సేవా పతకాలు పొందింది వీరే.. ఉత్తమ సేవా పతకానికి తాడ్వాయి ఏఎస్సై రవీందర్ కుమార్ ( కామారెడ్డి ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ జై హరికిషన్ ఎంపిక కాగా సేవా పతకం కింద బాన్సువాడ ఎస్సై మోహన్, సీసీఎస్ ఏఎస్సై నర్సింగరావు, ఏఆర్ ఎస్సై దామోదర్ రెడ్డి, కామారెడ్డి ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ విఠల్ రెడ్డి, కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఎలివేటెడ్ బ్లడ్ షుగర్ స్వీట్స్ నుండి కాదు! ప్రధాన శత్రువును కలవండి చక్కెర స్థాయిని తగ్గించడానికి దివ్యౌషధం ప్రత్యేకంగా అభినందనలు.. ఈ సందర్భంగా ఎస్పీ రాజేష్ చంద్ర శనివారం రాష్ట్ర స్థాయి పురస్కారాలకు ఎంపికైన పోలీస్ అధికారులు, సిబ్బందిని స్వయంగా జిల్లా పోలీస్ కార్యాలయానికి ఆహ్వానించి అభినందించారు. అనంతరం మాట్లాడుతూ.. కామారెడ్డి జిల్లాలో పోలీస్ అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేస్తున్నారన్నారు. వారి సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర స్థాయి పురస్కారాలు ప్రకటించడం జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ పురస్కారాలు పోలీస్ శాఖలోని ప్రతి ఒక్కరికి మరింత ఉత్సాహాన్ని కలిగిస్తాయని తెలిపారు. జిల్లాలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో మరింత నిబద్ధతతో పనిచేసి ఇలాంటి పురస్కారాలకు అర్హులవ్వాలని సూచించారు. రూ.3.51 లక్షల లంచం తీసుకుంటూ.. ఏసీబీకి చిక్కిన ఫారెస్ట్ అధికారులు అసెంబ్లీకి వెళ్లిన ఎల్లారెడ్డి ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అసెంబ్లీకి వెళ్లిన ఎల్లారెడ్డి ప్రభుత్వ కళాశాల విద్యార్థులు చికెన్ షాప్ యజమాని ఇంట్లో చైనామాంజా విక్రయాలు నాగన్న బావిని సందర్శించిన విద్యార్థులు తెలంగాణ అమరవీరులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి : ఎమ్మెల్యే ధన్ పాల్ మరణించిన వారి నుదిటిపై రూపాయి నాణెం ఎందుకో తెలుసా.. దీని వెనుక ఉన్న రహస్యం ఇదే! నీళ్లను తాకట్టుపెట్టి మాపై నిందలు వేస్తున్నారు.. బీఆర్ఎస్‌పై సీఎం



రేవంత్ ఫైర్ మూలమలుపుల్లో చెట్ల కొమ్మలను తొలగించాలి 3 వేల గజాల పార్క్ స్థలాలను కాపాడిన హైడ్రా

# ఘనంగా సావిత్రి భాయ్ పూలే జయంంంయింతి










**కామారెడ్డి ప్రతినిధి ఓబుల్ రెడ్డి జనవరి 03, అక్షర రేఖ** కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం పరిధిపేట్ గ్రామంలో జీడిపల్లి నరసింహారెడ్డి చేసిన సన్మానందఅణగారిన జీవితాల్లో అక్షర జ్యోతులు నింపాలనే మహోన్నత లక్ష్యంతో 175 సంవత్సరాల క్రితం సమాజానికి ఎదురొడ్డి బాలికల విద్య కోసం పాఠశాలను స్థాపించిన మహనీయురాలు సావిత్రి భాయ్ పూలే జయంతి వేడుకలను శనివారం ఫరీద్ పెట్ గ్రామంలో ని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విధులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయు నీకి సన్మానం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, చదువు కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాకుండా సమాజాన్ని మార్చే శక్తిగా మారాలని అన్నారు. సావిత్రి భాయ్ పూలే స్ఫూర్తితో ఎన్ని అవాంతరాలు ఎదురైనా చదువును వదలకుండా ముందుకు సాగాలని, చదువొక్కటే మనిషిని శక్తివంతుణ్ణి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీడిపల్లి నరసింహారెడ్డి మరియు వార్డ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో సభను అలరించారు.

# విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమన్న తొలి ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే

## ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్

**కోరుట్ల :** దేశ తొలి ఉపాధ్యాయిని సంఘసంస్కర్త రచయిత్రి సావిత్రిభాయి పూలే అని ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని కృషిచేసిన జ్యోతిరావు పూలే భార్యగా సుపరిచితురాలు అని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ అన్నారు.కోరుట్ల సి ప్రభాకర్ స్మారక గ్రంధాలయం లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను గ్రంథాలయ గౌరవ అధ్యక్షులు చెన్న విశ్వనాథం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ కులమత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి సావిత్రిబాయి పూలే అని ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటిగా బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు. కుల వ్యవస్థకు పితృస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రుల అస్పృశ్యుల మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించి ఉద్యమించారని భాస్కర్ కొనియాడారు. నూతన వ్యవస్థ కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసిన మహనీయులు వారని సమాజంలోని కులతత్వం ధోరణి కలిగిన చాలామంది పండిత మేధావులు అందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అన్నారు. పీడిత ప్రజల కోసం ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధి కోసం ఎనలేని



కృషిచేసిన తొలి తరం ఉద్యమకారుని, ఉపాద్యాయురాలు, స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు. 18 31 జనవరి 3న మహారాష్ట్రలోని నైగాన్ ప్రస్తుత సతారా జిల్లా ఆమె జన్మస్థలం కాగా 1897 మార్చి 10న ఆమె ఈ లోకాన్ని విడిచారు అన్నారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్టియూ రాష్ట్ర నాయకులు చింత భూమేశ్వర్, సిపిఐ నేతలు మౌలానా, చెన్న శ్రీనివాస్, లక్ష్మీ నారాయణ, న్యాయవాది ప్రేమ్ సాగర్ గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి భాయ్ పూలే జయంతి వేడుకలు



**జమ్మికుంట, జనవరి 03, అక్షర రేఖ :** అణగారిన జీవితాల్లో అక్షర జ్యోతులు నింపాలనే మహోన్నత లక్ష్యంతో 175 సంవత్సరాల క్రితం సమాజానికి ఎదురొడ్డి బాలికల విద్య కోసం పాఠశాలను స్థాపించిన మహనీయురాలు సావిత్రి భాయ్ పూలే జయంతి వేడుకలను శనివారం జమ్మికుంట పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న భాగ్యలక్ష్మి, రామకుమారి, లక్ష్మీదేవి, శ్రీలత, లావణ్య, కరుణ, ఇందిరలను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, చదువు కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాకుండా సమాజాన్ని మార్చే శక్తిగా మారాలని అన్నారు. సావిత్రి భాయ్ పూలే స్ఫూర్తితో ఎన్ని అవాంతరాలు ఎదురైనా చదువును వదలకుండా ముందుకు సాగాలని, చదువొక్కటే మనిషిని శక్తివంతుణ్ణి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రమేశాచార్య, ఐలయ్య, వీరాచారి, శ్రీనివాస్, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో సభను అలరించారు.

## జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు కోరపల్లి విద్యార్థిని ఎంపిక



**జమ్మికుంట, జనవరి 03, అక్షర రేఖ :** గత నెల డిసెంబర్ 27 నుండి 29 వరకు మినీ స్టేడియం నారాయణపేట జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 బాలికల హ్యాండ్ బాల్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరచి జమ్మికుంట మండలం కోరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్తిని పింగళి అక్షర 7వ తరగతి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు జి. శ్రీను, ప్రధానోపాధ్యాయులు కేతిరి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థి నీ ఈనెల 5 నుండి 9 వరకు రాజస్థాన్ రాష్ట్రశీ లోని చిత్తూరుగర్ లో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొంటారు. విద్యార్థుల ఎంపిక పట్ల జమ్మికుంట మండల విద్యాధికారినీ హేమలత, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ బండారి రజిత, సర్పంచ్ కందికట్ల మధుసుదన్, ఉప సర్పంచ్ రాజు యాదవ్, పాఠశాల ఉపాధ్యాయు బృందం, గ్రామప్రజలు అభినందించారు.

## అసెంబ్లీని రేవంత్ ప్యాలెస్‌లా నడిపిస్తున్నారు.. స్పీకర్‌పై గంగుల కమలాకర్ ఫైర్

### మాజీ మంత్రి గంగుల కమలాకర్

**హైదరాబాద్ :** ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇన్ని అవమానాలు ఎదుర్కోలేదని మాజీ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. కిరణ్‌కుమార్ రెడ్డి అప్పట్లో స్పీకర్‌గా ఉండే అని.. ఆ తర్వాత మనోహర్ అయ్యారని.. అయినా ఉద్యమ సమయంలో ఇలాంటి అవమానాలు జరగలేదని పేర్కొన్నారు. ఇక్కడ ఉన్న సభ్యులు అందరికీ సమాన హక్కులు ఉంటాయని అప్పటి స్పీకర్ మనోహర్ తమకు సమయం ఇచ్చేదని గుర్తుచేశారు. కానీ నిన్న అసెంబ్లీలో స్పీకర్ తీరు బాధాకరమని అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇలా నిర్బంధం చేయలేదని.. మా గొంతు నొక్కలేదని గంగుల కమలాకర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాలిపోయిన మోటార్లు, ఎండిపోయిన పంటలను అసెంబ్లీకి తీసుకొనిపోయామని గుర్తుచేశారు. పక్షపాత వైఖరితో ఉండకండి అని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు హితవు పలికారు. మీ వ్యవహార శైలిని మార్చుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రికి ఎలాంటి హక్కు ఉంటుందో అందే అందరు సభ్యులకు ఉంటుందని తెలిపారు. మా హక్కుల కోసమే మాట్లాడామని చెప్పారు.నిన్న అసెంబ్లీలో గిల్లికజ్జాలు పెట్టుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి చూశాడని గంగుల కమలాకర్ అన్నారు. మమ్మల్ని తిట్టేందుకే సభకు వచ్చాడని, కడుపునిండా తిట్టి వెళ్లాడని విమర్శిం చారు. ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి రెండు గంటలు మాట్లాడతాడా అని ప్రశ్నించారు. అసెంబ్లీలో ఎజెండా కూడా పొద్దున రెండుగంటలకు ఇస్తారా అని మండి పడ్డారు. ఉపాధి హామీ పథకంపై మాట్లాడటానికి నేను, జగదీశ్ రెడ్డి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రిని విమర్శిస్తే మైక్ ఇవ్వమని చెప్పడమేంటని స్పీకర్‌పై గంగుల కమలాకర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రికి మేం భజన చేయాలా అని ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అసెంబ్లీ హుందాగా నడిచిందని తెలిపారు. గత స్పీకర్ ప్రతిపక్షాలకు తగినంత సమయం ఇచ్చేవారని గుర్తుచేశారు. ప్రస్తుత స్పీకర్ బీఆర్ఎస్ సభ్యుల గొంత నొక్కేందుకు పనిచేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీని గాంధీ భవన్‌లా, రేవంత్ ప్యా లెస్‌లా నడిపిస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి భజన చేసేందుకు అసెంబ్లీకి వెళ్లాలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఫ్యూచర్ సిటీ తర్వాత... ముందు మాకు రోడ్డు వేయండి

**ఏండ్లు గడుస్తున్న రోడ్డు పనులు పూర్తి చేయలేదంటూ కుటుంబాలతో కలిసి ర్యాలీ చేపట్టిన అపర్ణ వాసులు**

**కోట్లలో పన్నులు కడుతున్నాం... కనీస వసతులు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు**

**రంగారెడ్డి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ పోలి?స్ స్టేషన్ పరిధిలో అపర్ణ హిల్ పార్క్, అపర్ణ సిలికాన్, అపర్ణ గార్డెనియాల నివాసితులు శనివారం రోడ్డెక్కారు. తమ ఇండ్లకు వెళ్ళేందుకు సరైన రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదంటూ అవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబాలతో కలిసి ర్యాలీగా రోడ్డుపైకి వస్తేన్నన మా బాధలు అర్థం చేసుకుంటారని వేలాది మందితో అపర్ణ హిల్ పార్క్ నుంచి చందానగర్ జీహెచ్ఎంసి కార్యాలయం వరకు ర్యాలీని నిర్వహించామన్నారు. మియాపూర్ సర్కిల్ ముట్టడించారు. 2023లో ఎమ్మెల్యే గాంధీ మా సమస్యను అసెంబ్లీలో చర్చించడంతో సమస్య తీరుతుంది అనుకున్నాం. కానీ ఆయన మరోసారి ఎమ్మెల్యేగా గెలిచాడే తప్ప మా రోడ్డు పురోగతి సాధించలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసిన, నేటి వరకు పనులు పూర్తి చేయలేదని, ఇప్పుడు మరోసారి శంకుస్థాపన చేసి రోడ్డు పై ఏర్పడిన గుంతలను మూస్తూ ప్యాచ్ వర్క్ చేస్తు న్నారంటూ మండి పడ్డారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలే ఇబ్బందులకు గురవుతున్నారని,

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: aksharарekhadaily@gmail.com